తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
6 నవంబర్ 2026

పేజీలు - 12

గన్నీ సంచుల్లో గోల్‌మాల్!

- సంచుల లెక్కల్లో భారీ తేడాలు
- నష్టపోతున్న సహకార, మహిళా సంఘాలు
- చర్యలు చేపట్టాలని పలువురి డిమాండ్



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 6 (జనం సాక్షి) : ధాన్యం కొనుగోళ్ల ముసుగులో వెంకటాపూర్ మండలంలో గన్నీ సంచుల గోల్‌మాల్ జరుగుతోందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. చూడటానికి సమస్య చిన్నదిగా కనిపించినా, ప్రాథమిక వ్యవసాయ సహకార, మహిళా సంఘాల కొంప ముంచుతోంది. పౌర సరఫరాల శాఖ ద్వారా సరఫరా అవుతున్న గన్నీ సంచులను తిరిగి అప్పగించడంలో నిర్వాహకులు విఫలమవుతుండటంతో ప్రతి సంవత్సరం రూ.లక్షల్లో కమీషన్ నష్టపోవాల్సి వస్తోంది. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత లేకపోవడంతోనే గన్నీ సంచుల లెక్కల్లో భారీగా తేడాలు వస్తున్నాయి. ప్రతీ సీజన్‌లో వేల సంఖ్యలో సంచులు గల్లంతవడం, ఆ భారం చివరకు సహకార, ఐకేపీ కేంద్రాలపై పడటం పరిపాటిగా మారింది. రైతుల నుంచి ధాన్యం కొని, మిల్లర్లకు పంపించే క్రమంలో సంచులు ఎటు పోతున్నాయో, ఎవరి వద్దకు చేరుతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంటోంది. దీంతో కేంద్రాలు నడిపే సంఘాలు ప్రతీసారి ఆర్థికంగా దెబ్బతింటున్నాయి.

సరఫరాలో నిర్లక్ష్యం.. లెక్కల్లో తేడాలు

పౌర సరఫరాల శాఖ నుంచి వస్తున్న గన్నీ సంచులు నాణ్యత లేకుండా ఉండటం, కొత్త వాటి పేరుతో పాతవి, చిరిగినవి అంటగట్టడంతో వాటి లెక్కల్లో తేడాలు వస్తున్నాయని పలువురు నిర్వాహకులు బహిరంగంగానే చెబుతున్నారు. ముఖ్యంగా రైస్ మిల్లర్లు తిరిగి ఇచ్చే సంచులు పూర్తిగా పాడైపోయి ఉండటంతో లెక్కల్లో భారీగా తేడాలు వస్తున్నాయంటున్నారు. కేవలం పాతవే కాకుండా కొత్త వాటి లెక్కల్లోనూ తేడాలు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యంతో పాటు, మధ్యలో జరుగుతున్న అక్రమాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. సంచులు తీసుకునేటప్పుడు సరిగా లెక్క చూడకపోవడం, తిరిగి ఇచ్చేటప్పుడు పట్టించుకోకపోవడం వల్లనే ఈ తేడాలు వస్తున్నాయి. ఒకసారి లెక్క తప్పితే ఆ భారాన్ని సంఘాలే మోయాల్సి వస్తుండటంతో నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ సీజన్‌లో మండలంలో ఏర్పాటు చేయబోయే కొనుగోలు కేంద్రాలను నడిపేందుకు భయపడే పరిస్థితి వచ్చిందని నిర్వాహకులు వాపోతున్నారు. కొన్ని కేంద్రాల్లో అయితే సంచుల కోసం సంఘాలు సొంత డబ్బులు పెట్టి కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు.

పరిష్కార మార్గం చూపాలి

సంచుల సరఫరాపై ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడటమే ఈ గోల్‌మాల్ వ్యవహారానికి ప్రధాన కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంచులకు ప్రత్యేకించి బార్‌కోడ్ లాంటి విధానం లేకపోవడంతో లెక్కల్లో భారీగా గందరగోళం ఏర్పడుతోంది. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు మిల్లర్లు, గన్నీ సంచుల సరఫరా చేసే గోదాం నిర్వాహకులు అక్రమాలకు పాల్పడుతున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. సంఘాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని నివారించాలంటే సంచులకు డిజిటల్ బార్‌కోడ్ విధానాన్ని తీసుకురావాలి. నాణ్యత లేని సంచుల సరఫరాను నిలిపివేయడంతో పాటు దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లేకపోతే భవిష్యత్తులోనూ ఇదే కథ పునరావృతం అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మిగతా 13లో..



మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు

- విద్యార్థుల భద్రతలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు
- స్కూల్ యాజమాన్యాలు ప్రతిరోజూ డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహించాలి
- వరంగల్ సీపీ ఎన్.శ్వేత హెచ్చరిక

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి) : విద్యార్థుల భద్రత పట్ల పాఠశాల యాజమాన్యాలు, స్కూల్ బస్సులు, వ్యాన్లు నడిపే డ్రైవర్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. విధి నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్ యాజమాన్యాలు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల కోసం బ్రీత్ అనలైజర్ పరికరాలను కొనుగోలు చేసి, ప్రతిరోజూ విధులకు హాజరయ్యే డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహించిన తర్వాతే బస్సులు, వ్యాన్లు నడిపేందుకు అనుమతించాలని సీపీ సూచించారు. అదేవిధంగా డ్రైవర్ల అర్హతలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల ఫిట్‌నెస్‌పై కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభువు ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీసులు గురువారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 14 మంది డ్రైవర్లు పట్టుబడగా, వారిలో ఒకరు అధిక మోతాదులో మద్యం సేవించి ప్రైవేట్ స్కూల్ బస్సు నడుపుతూ పట్టుబడ్డారు. మిగతా 13లో..



మహిళా శక్తే రాష్ట్ర ప్రగతికి మూలం

కంగన్ హాల్ నుంచి పెట్రోల్ బంక్ దాకా... మహిళలే వ్యాపారవేత్తలు!

- ప్రాజెక్టుల నుంచి పింఛన్ల దాకా... మహిళల ఆర్థిక పురోగతికే ప్రభుత్వం ప్రాధాన్యం
- ములుగుకు 22 విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

వార్త మెయిన్ 3లో

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గుస్సాడి దండారి ఉత్సవాలు

- భావితరాలకు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను అందించాలి
- గిరిజనుల ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా దండారి వేడుకలు
- ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



సోనాల నవంబర్ 06 (జనంసాక్షి) : ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు గుస్సాడి దండారి ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. గిరిజనుల విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనాల మండలం పార్డి బి గ్రామంలో నిర్వహించిన గుస్సాడి దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, గుస్సాడి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వివిధ సంస్కృతులు, సంప్రదాయాలలో ఆదివాసీ సంస్కృతికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. గుస్సాడి దండారి వేడుకలు కేవలం పండుగ మాత్రమే కాకుండా గిరిజనుల ఐక్యత, సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒక గ్రామానికి చెందిన దండారి బృందాలు మరో గ్రామానికి వెళ్లి ఉత్సవాల్లో పాల్గొనడం గిరిజనుల మధ్య ఉన్న ఐక్యతకు నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు పరిచయం చేయాలని సూచిం చారు. గ్రామస్థులంతా ఐకమత్యంతో ఉత్సవా లను ఘనంగా నిర్వహించడం అభినందనీ యమని, ఈ గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పండుగలను సంప్రదాయబద్ధంగా, శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని కోరుతూ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, గ్రామస్థులు, ఆదివాసీ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో లక్ష పత్రి పూజ రద్దు


బాలాలయంలో స్థలాభావం.. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్ణయం



కాళేశ్వరం , అక్టోబర్ 07 , (జనం సాక్షి) కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ఆది ముక్తేశ్వర స్వామి ఆలయం , బాలాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ అవధాని మోహన్ శర్మ, కార్యనిర్వహణాధికారి మహేష్ తెలిపారు. నవంబర్ 10వ తేదీ మంగళవారం నుంచి డిసెంబర్ 8వ తేదీ మంగళవారం వరకు కార్తీక మాసం కొనసాగనుంది. ఈ సందర్భంగా బాలాలయంలో నిర్వహించే లక్ష పత్రి పూజను ఈ ఏడాది రద్దు చేస్తున్నట్లు చైర్మన్, ఈఓ వెల్లడించారు. బాలాలయం లోపల స్థలం పరిమితంగా ఉండటంతో లక్ష పత్రి పూజ నిర్వహించే సమయంలో భక్తులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.నవంబర్ 13వ తేదీ శుక్రవారం నాగుల చవితి సందర్భంగా ఉదయం 9:30 గంటలకు నాగులమ్మ పుట్ట వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 23వ తేదీ సోమవారం వైకుంఠ చతుర్దశి సందర్భంగా రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ నిర్వహించనున్నారు. నవంబర్ 24వ తేదీ మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా బాలాలయం వద్ద సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడంతో పాటు, రాత్రి 7 గంటలకు జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్తీక మాసం సందర్భంగా గ్రామస్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రత్యేక దర్శన సమయాన్ని కేటాయించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ సమయాన్ని వినియోగించుకొని స్వామివారిని దర్శించుకోవాలని, ఆలయానికి సహకరించాలని చైర్మన్ అవధాని మోహన్ శర్మ, ఈఓ మహేష్ కోరారు.

పేదల వైద్యుడికి మరో కీర్తి కిరీటం

డా. వి. నరేష్ కుమార్ ఐఎంఏ వరంగల్ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక



వరంగల్ ఈస్ట్, నవంబర్ 06 (జనం సాక్షి) ప్రముఖ జనరల్ సర్జన్ డా. వి. నరేష్ కుమార్ వేములపల్లి, మరో అరుదైన గౌరవం లభించింది. సాధారణ మధ్య కుటుంబ నేపథ్యం నుండి వచ్చి ఎం సెట్ లొ 79 ర్యాంక్ తో ప్రతిష్టాత్మక ఉస్మానియా వైద్య కళాశాల లొ వైద్య విద్య అభ్యసించి, గత 11 సంవత్సరాలుగా వైద్య సేవలు వరంగల్ శ్రీ శ్రీనివాస సన్ షైన్ హాస్పిటల్ మరియు గార్డియన్ హాస్పిటల్ ధ్వారా అందిస్తున్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ శాఖ కార్యదర్శిగా 2026--2028 రెండు సంవత్సరాల కాలానికి వైద్యులందరి మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇది ఆయన వైద్య సేవలకు, సామాజిక బాధ్యతకు, వైద్యుల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతకు లభించిన గుర్తింపుగా పలువురు అభిప్రాయపడ్డారు.

పేదల పాలిట ఆపన్నహస్తం జనరల్ సర్జన్‌గా వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డా. నరేష్ కుమార్, ఆధునిక వైద్య సాంకేతికతను సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అత్యాధునిక లేజర్ శస్త్రచికిత్సలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నారు. పేద విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన రోగులు, అనాథలు, వృద్ధులకు ఉచిత శస్త్రచికిత్సలు అందిస్తూ వైద్య సేవల్లో మానవత్వానికి ప్రాధాన్యతనిస్తున్నారు.

అనాథ పిల్లలకు అన్నదాత

తిమ్మాపూర్‌లోని న్యూ లైఫ్ సొసైటీ నిర్వహిస్తున్న బాలికల అనాథ ఆశ్రమానికి గత పది సంవత్సరాలు గా అల్పాహారం కోసం నిత్యావసర కిరాణా వస్తువులు క్రమం తప్పకుండ పంపిణీ చేస్తూ వారికి నిరంతర ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.వాసవి క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, దివ్యాంగులకు ఎలక్ట్రిక్ సైకిళ్లు, వీల్‌చైర్లు పంపిణీ చేసి వారి జీవితాల్లో స్వావలంబనకు బాటలు వేస్తున్నారు. పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు.

నకిలీ వైద్యులపై పోరాటం -- ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తున్న నకిలీ వైద్యులపై పోరాటంలోనూ ఆయన ముందున్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ తనిఖీలు నిర్వహించడం, చట్టవిరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్న వారిపై కేసులు నమోదు చేయించే చర్యల్లో పాల్గొనడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు. అర్హతలేని వైద్యుల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురికాకుండా, ఆర్థికంగా నష్టపోకుండా చూడటమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశం. వరంగల్ శాఖ కార్యదర్శిగా లభించిన ఈ బాధ్యతను ఒక పదవిగా కాకుండా సేవకు లభించిన అవకాశంగా భావిస్తున్న డా. నరేష్ కుమార్, వైద్యుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన గౌరవం, వైద్య రంగంలో నైతిక విలువల పరిరక్షణ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనివ్వాలని సంకల్పించారు.పేదలకు నాణ్యమైన వైద్యం, వైద్యులకు సముచిత గౌరవం, సమాజానికి ఆరోగ్య భద్రత అనే మూడు లక్ష్యాలతో తన సేవా ప్రస్థానాన్ని మరింత విస్తృతం చేయాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు.పదవులు అలంకారం కోసం కాదు... ప్రజాసేవకు బాధ్యతగా భావించే డా. నరేష్ కుమార్‌కు ఐఎంఏ వరంగల్ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక మరో కీర్తి కిరీటంగా నిలిచింది.

వెంకన్నను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎల్కతుర్తి నవంబర్ 6 జనం సాక్షి ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సాతూరి వెంకన్న మాదిగను పరామర్శించిన హనుమకొండ జిల్లా కమిటీ ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పటల్లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన వెంకన్న మాదిగను నాయకులు పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట సంజీవ్. ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తీగల సుధన్ మాదిగ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల రాజ్ కుమార్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కొడవటి తిరుపతి. జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్ మండల అధ్యక్షులు నాగేల్లి కిరణ్. తాళ్ల పెల్లి కుమారస్వామి ఎల్కతుర్తి మండల నాయకులు ధర్మసాగర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు విజయకాంత్ తదితరు పరామర్శించి తన ఆరోగ్యం నిలకడగా ఉండాలని అన్నారు వెంకన్న మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితిలో గత 30 ఏండ్ల ప్రస్తావనలో ఎన్నో ఒడిదుడుకు సేవాలు అందించారని అన్నారు అదేవిధంగా హక్కుల సాధన కోసం నిరహార దీక్షలు రైలు రోకో బస్సు రోకో లాంటి కార్యక్రమాలు మాదిగ కులస్తులకు సేవాలు అందించారని ఈ సందర్భంగా అన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నివాళులర్పించిన జల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్



చెన్నారావుపేట, నవంబర్ 6 (జనం సాక్షి): మృతుడి కుటుంబాన్ని జల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్ పరామర్శించారు.ఇదే గ్రామానికి చెందిన దేశెట్టి బిక్షపతి మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఆయన బిక్షపతి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ అంబాల రవి, జరుపుల బిక్షపతి, చిలుపూరి వీరస్వామి, ఇళ్ల సునీల్, తుమ్మేటి సుభాష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మెండె విజేందర్, మెండె స్వామి, రొట్టె జంపయ్య, జరుపుల ప్రవీణ్, శ్రీను, శివ, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావారాలపై మెరుపు దాడి:ఎస్సై కె తిరుపతి రావు



నూగూర్ వెంకటాపురం నవంబర్ 6(జనం సాక్షి):- ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సుడిబాక అటవీ ప్రాంతంలో ని,బెస్త గూడెం గ్రామ శివారులో స్థానిక ఎస్సై కే తిరుపతిరావు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించారు. నిషేధిత గుడుంబా స్థావరాల దాడుల్లో నలుగురు వ్యక్తులను గుర్తించి పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై కే తిరుపతిరావు మాట్లాడుతూ నిషేధిత గుడుంబా విక్రయించిన తయారుచేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు. తనిఖీల్లో 20 లీటర్ల గుడుంబా, 4000 లీటర్ల జాగరి వాస్ ధ్వంసం చేశామని తెలిపారు. అక్రమ గుడుంబా తయారి విక్రయం సరపరా కు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుడుంబా విక్రయాలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.మీ గ్రామాలలో ఎక్కడైనా అక్రమంగా గుడుంబా తయారీ విక్రయం సరఫరా జరుగుతున్నట్ల యితే వెంటనే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి రెడ్డి, 39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ప్రశస్త్,పోలీస్ సిబ్బంది, సీఆర్పీ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

బైరు సోమక్క పార్థివదేహానికి

పూలమాల వేసి నివాళులర్పించిన దావెరా అనిల్ కుమార్



దేవరుప్పుల, నవంబర్ 6 (జనం సాక్షి) దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు అశోక్, బైరు సత్తయ్యల తల్లి బైరు సోమక్క మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెరా అనిల్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం కోలుకొండ గ్రామంలోని వారి స్వగృహానికి చేరుకుని సోమక్క పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలుకొండ గ్రామ శాఖ అధ్యక్షుడు బిసు శ్రీనివాస్, కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర పెద్దులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని సోమక్కకు నివాళులర్పించారు.

గొపనాయక్‌ను పరామర్శించిన

మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



చెన్నారావుపేట, నవంబర్ 6 (జనం సాక్షి): మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాదావత్ రజిత మామ వీరన్న నాయక్ తండ్రి బాదావత్ గొపనాయక్ అనారోగ్యంతో వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వరంగల్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట పుల్లయ్యబోడు తండా మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల నాయకులు బోడ సమ్ము నాయక్, గుగులోతు సత్యం, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసిన

లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు: సర్పంచ్ హసీనా భాను

మహాదేవపూర్, నవంబర్ 6 (జనంసాక్షి): మండల కేంద్రం తోపాటు మండలంలోని పేద కుటుంబాల్లో ప్రజా ప్రభుత్వం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో లబ్ధిదారులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేయించి, గృహప్రవేశం చేసుకొన్న ప్రతి పేద లబ్ధిదారుని కుటుంబంలో దీపావళి కాంతుల వీరజల్లే వారి జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతూ ప్రభుత్వం తోపాటు మహాదేవపూర్ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ వారికి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, ఇంద్రమ్మ గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు దీపావళి పండుగ జరుపుకునే వేళ మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పేరుతో, లబ్ధిదారుని పేరు ఇంటి సంఖ్య నంబర్ మంజూరు సంవత్సరం, ప్రభుత్వం అందించిన సబ్సిడీ రూపాలు గ్రామం మరియు మండలం జిల్లా, బ్యానర్ తమ ఇంటి వద్ద ఏర్పాటు చేసి దీపావళి, వేడుకలు చేసుకునే క్రమంలో ఒక ఫోటోలు సంబంధిత అధికారులకు లబ్ధిదారులు పంపించాలని సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

కుమ్మర సంఘం మండల హడాక్ కమిటీ ఎన్నిక

- కుమ్మరుల ఐక్యతే లక్ష్యంగా పని చేయాలి
- త్వరలో గ్రామ కమిటీల నియామకం
- మండల అధ్యక్షులుగా పోగులకొండ ఐలయ్య నియామకం



గూడూరు,నవంబర్05(జనంసాక్షి):కుమ్మరుల ఐక్యతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కన్వీనర్ అల్వాల ఉపేందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంతి రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఏడుకొండల వెంకటేశం ఆదేశాల మేరకు, మానుకోట జిల్లా అధ్యక్షులు అల్వాల ఉపేందర్ సమక్షంలో గూడూరు మండల హడాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గూడూరు మండల హడాక్ కమిటీని మండలంలోని కుమ్మర కులస్తుల సమక్షంలో ఎన్నుకున్నారు.మండల కన్వీనర్‌గా పోగులకొండ ఐలయ్య,టౌన్ అధ్యక్షులుగా దూకుంట్ల వెంకన్న, ఉపాధ్యాయులు చిట్టిమల్ల శ్రీరాములు,కో-కన్వీనర్‌గా సంగేపు బాబు,మహిళా కన్వీనర్‌గా శనిగచర్ల కవిత, మహిళా కో-కన్వీనర్‌గా సెర్పూరి సుమలతలను ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా సంగేపు రాజమోగిలి,శనిగచర్ల యాకయ్య,ఆకారపు వీరన్న,మల్యాల సురయ్య,అలువాల ఐలయ్య,చొప్పదండి రమేష్,సంగేపు యాకయ్యలను ఎన్నుకున్నారు.ఈసందర్భంగా ఎన్నికైన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించినారు. అనంతరం అల్వాల ఉపేందర్ మాట్లాడుతూ కుమ్మర కులస్తుల ఐక్యతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుండాలని,త్వరలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బహిరంగ సభకు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో కుమ్మరులు హాజరై,వారి హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కుమ్మరుల సామాజిక,ఆర్థిక అభివృద్ధి,హక్కుల పరిరక్షణ,సంఘటిత శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో సంఘాన్ని బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ కుమ్మర కులస్తులు పాల్గొన్నారు.

ఎల్‌నినోపై ఆదర్శ విద్యార్థుల అవగాహన ర్యాలీ

నీరు, విద్యుత్ పొదుపుపై

కాటారం సెప్టెంబర్ 6 (జనం సాక్షి): చదువులకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను భుజానికెత్తుకున్న ఆదర్శ విద్యార్థులు ఎల్‌నినో ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నడుం బిగించారు. ప్రకృతి పరిరక్షణే లక్ష్యంగా, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వినూత్న కార్యక్రమంతో జనచైతన్యం తీసుకొచ్చారు. మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం ఎల్‌నినో ప్రభావాలపై కాటారంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎల్‌నినో కారణంగా వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం, కరువు పరిస్థితులు, వ్యవసాయ రంగంపై పడే ప్రతికూల ప్రభావాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. విద్యార్థులు చేతుల్లో ఆకట్టుకునే నినాదాలతో కూడిన ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. పాటలు, నృత్యాలు, విభిన్న వేషధారణలతో పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటిచెప్పారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద ప్రత్యేక ప్రదర్శనల ద్వారా ఎల్‌నినో ప్రభావాలను ప్రజలకు వివరించారు. 'నీటిని పొదుపు చేద్దాం.. విద్యుత్‌ను ఆదా చేద్దాం.. చెట్లను నాటుదాం.. పచ్చదనాన్ని పెంచుదాం.. నీటి వనరులను కాపాడుదాం.. రైతులకు అండగా నిలుద్దాం..' అంటూ స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వర్షపు నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్



రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలు, పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించి వారిని సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలను సమాజానికి ఉపయోగపడేలా ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు సామాజిక స్పృహ.. విద్యతో పాటు పర్యావరణ బాధ్యత అనే సందేశంతో ఆదర్శ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంది. విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు ప్రజల్లో ఆలోచన రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనెల 16న శివాలయంలో లక్ష రుద్రాక్ష పూజ

వరంగల్ ఎంజీఎం, నవంబర్ 6 (జనంసాక్షి): కార్తీకమాసం సందర్భంగా నగరంలోని రంగసాయిపేటలో గల శ్రీ భవాని శంకరా స్వామి దేవస్థానంలో ఈనెల 16న మహన్యాసపూర్వక రుద్రాభిషేకం లక్ష రుద్రాక్ష పూజను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కొల్లూరు యోగానంద్ మాట్లాడుతూ కాశీ పుణ్యక్షేత్రం నుంచి లక్ష రుద్రాక్షలను తీసుకువచ్చి మొట మొదటిసారిగా శివాలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏకముఖ రుద్రాక్ష నుంచి మొదలుకొని 11 ముఖాలు కలిగిన రుద్రాక్షల వరకు ఈ పూజలో వినియోగిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 16వ తేదీ నుంచి మొదలుకొని డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు రుద్రాభిషేకాలు, దీపోత్సవాలు, అన్న పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమంలో అనంతరం ఇట్టి రుద్రాక్షలను మాలలుగా తయారుచేసి భక్తులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా సమకూర్చిన ధనాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక మాసంలో అయ్యప్ప స్వాములు దీక్ష స్వీకరిస్తున్నారు కావున



వారు కూడా పవిత్రమైన రుద్రాక్షలను ధరించేటువంటి అవకాశం ఉంటుందని అన్నారు. కావున లక్ష రుద్రాక్ష పూజలో పాల్గొనే దంపతులు కమిటీ వారిని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద మనోహర్, పొడిశెట్టి నరసింహ ప్రసాద్, రాగి బ్రహ్మానంద చారి, శ్రీపాద హరిప్రసాద్, పొడిశెట్టి శ్రీనివాస్, రఘు, వసం కుమారస్వామి, రాగి శ్రీకాంత్, బేల క్రాంతి సుందర్, గీసగోని సామ్రాజ్, ఏలుగు దినేష్, పెండ్యాల భరత్, నలివేల రంజిత్, శ్రీపాద ప్రణయ్, చిట్ల రాజేష్, రావుల రాజు, ఆలయ అర్చకులు కొలనుపాక శివప్రసాద్ అయ్యగారు, సేవకులు శారద, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 06(జనం సాక్షి):-వెంకటాపూర్ మండలం పాలపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శుక్రవారం మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు రామప్ప ఆలయ పూజారులు హరి శర్మ, ఉమాశంకర్లు సాదరంగా ఆహ్వానించగా ఆమె రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా,జరు అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, శిల్పకళా సంపద గురించి టూరిజం గైడ్స్ గోరంట్ల విజయకుమార్, తాడబోయిన వెంకటేశ్ వివరించారు. ఈ క్రమంలో రామప్ప దేవాలయంలో భక్తుల సౌకర్యం నిర్వహించాల్సిన కొబ్బరికాయల వేలంపాటలో గత కొద్దిరోజులు జరుగుతున్న వివాదాల నేపథ్యంలో ఆలయ ఈవో సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా గ్రామపంచాయతీ, దేవదాయశాఖ ఇరువురు టెండర్ల లో వచ్చే ఆదాయాన్ని సమానంగా తీసుకోవాలని ఆమె సూచించారు. దీంతో రామప్పలో కొనసాగుతున్న వివాదానికి తెర పడినట్టు అయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

త్యాగాల స్ఫూర్తితో విముక్తి కై పోరాడుదాం

సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డురి రాజు, అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు కోడి సోమన్న

చెన్నారావుపేట, నవంబర్ 6 (జనం సాక్షి): అమరవీరులు చేసిన తమ ప్రాణ త్యాగాల స్ఫూర్తితో దేశ విముక్తి కై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డురి రాజు, అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు కోడి సోమన్నలు అన్నారు. నవంబర్ 1 నుంచి 7 వరకు అమరవీరుల సంస్మరణ సభల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతున్నాయని దీనిపై సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించటంలో పాలకులు విఫలమయ్యారన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని దేశవ్యాప్తంగా రైతు ఉద్యమం కొనసాగిన పాలకులు స్పందించడం లేదని అన్నారు. కనీస వేతనాల కోసం దేశవ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని వారికి అండగా నిలవాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఓట్ల తొలగింపు చేస్తూ 13 కోట్ల 45 లక్షల ఓట్ల తొలగింపుతో ప్రజాస్వామ్యం హత్యకు గురికా పడుతుందని అన్నారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు.



ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.భారత విప్లవోద్యమంలో వందల వేల మంది అమరులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారని పోట్ల రామ నరసయ్య, చంద్ర పుల్లారెడ్డి, దొరన్న, ముష్యమి, లడాయి గడ్డ, తదితర చోట్ల జరిగిన ఎన్కౌంటర్లలో విప్లవోద్యమం కోల్పోయిందని అన్నారు. వారి రక్త తర్పణతో ఎరుపెక్కిన ఈ ప్రాంతం అనేక విజయాలను ప్రజలకు సాధించి పెట్టిందని అన్నారు. నేడు గుత్త పెట్టుబడుదారుల దోపిడీలో అశేష ప్రజానీకం వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలని అన్నారు. అశేష ప్రజాధికారి విప్లవ కార్యవర్గ మార్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు జవహర్, లాలు, కత్తుల కొమురయ్య, దార లింగయ్య, పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకి జరిమాన



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి) గురువారం శుక్రవారం రెండు రోజులు స్థానిక అదాలత్ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వరంగల్ పరిధి వర్ధన్నపేట, సంగేమ్, గీసుగొండ ఎనమాముల, రాయపర్తి వివిద పోలీస్ స్టేషన్ పరిధి ఇటీవల వివిధ కేసులు డ్రంకన్ డ్రైవ్, పెట్టి కేసుల్లో 44 మంది, మరియు నిషేదిత గేమింగ్ మూడు ముక్కలాట పాల్పడిన 8 మంది, నిందితులను స్పెషల్ సెకండ్ క్లాస్ కోర్ట్ ఎక్సయిజ్ వరంగల్ మేజిస్ట్రేట్ దాస్యం.రంగనాధ స్వామి ముందు వేరు వేరు గా హాజరు పరచగ నేరం ఒప్పుకోవడం జరిగింది. మళ్ళీ మళ్ళీ తప్పు చేయమని ఒప్పుకోవడం, పబ్లిక్ స్థలాల్లో మద్యం సేవించిన నిందితులను, మరియు డ్రంకన్ డ్రైవ్ లో మద్యం సేవించిన వారికి, గెమింగ్ యాక్ట్ లో నిషేధత ముడుముక్కలాట ఆడిన వారికీ వివిధ కేసుల్లో విచారణ చేసి కౌన్సిలింగ్ ఇచ్చి మరొక్క సారి దొరికితే శిక్ష కఠినంగా ఉంటుందని న్యాయాధికారి రంగనాధస్వామి హెచ్చరిక చేశారు, నిందితులు అందరూ కూడా నేరాలు పునరావృతము కాకుండ తప్పు చేయమని ఒప్పుకొని కోర్ట్ లో అపరాధ రుసుము చెల్లించినారు పెట్టి, కేసులు, గేమింగ్, మధ్యము సేవించిన వారికీ మొత్తానికి 31,000 చెల్లించారు, పోలిస్ సిబ్బంది రాయపర్తి పరిధి బండారి శ్యామ్,పరకాల. రవి, యర.రాజు వర్ధన్న పేట, కార్తీక్ సంగేమ్, నాగభూషణం, కుమార్, గీసుగొండ, చార్జీ షీట్‌తొ హజరుపరిచారు.

ఆధార్ పార్టీ హనుమకొండ మహిళా ఇన్చార్జిగా సంధ శైలజ



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి) :ఆధార్ పార్టీ హనుమకొండ మహిళా ఇన్చార్జిగా సంధ శైలజ నియామకం చేయనున్నట్లు పార్టీ అధ్యక్షుడు ఈడ శేషగిరిరావు గౌడ్ తెలిపారు. హన్మకొండకు సంబంధించి నియోజకవర్గ ఇన్‌చార్జిగా సంద శైలజ నియమించినట్లు ఆయన వెల్లడించారు. ఆధార్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గట్టు యుగంధర్ గౌడ్ కి శైలజ కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.

ఉపాధి హామీలో మేట్ల పాత్ర కీలకం

ఎంపీడీవో మూడు రాజు



లక్ష్మీదేవి పేటలో ఉపాధి హామీ మేట్లకు శిక్షణ వెంకటాపూర్(రామప్ప), నవంబర్ 06(జనం సాక్షి):- ఉపాధి హామీ పథకంలో మేట్ల పాత్ర కీలకమని ఎంపీడీవో మూడు రాజు, ఏపీవో మాలోత్ రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఐ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన శిక్షణ శిబిరానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా, పనులు నిబంధనల ప్రకారం సాగేలా క్షేత్రస్థాయి సిబ్బంది, మేట్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కూలీలకు పనులు చూపించడం, ప్రతిరోజూ హాజరు నమోదు చేయడం, పని కొలతలు కచ్చితంగా కొలవడం, వేతనాల చెల్లింపుల ప్రక్రియలపై మేట్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు, నీటి కాలువలు, ఫామ్ పాండ్స్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పనులలో అవకతవకలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ పోరిక సురేష్, సొగాని రాజేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు భాస్కర్, రాధిక ,రామాచారి, సతీష్, సారంగపాణి , వివిధ గ్రామాలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణిస్తున్న పసర విద్యార్థులు

గోవిందరావుపేట



నవంబర్06(జనం సాక్షి) : శుక్రవారం నాడు హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ములుగు జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన ములుగు జిల్లా జట్టులో గోవిందరావుపేట మండలంలోని పసర నాగారం జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు జాడి హర్షిత్,కోకిల శివ నందు ఉన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు తెలిపినారు.ములుగు జిల్లా తరపున కబడ్డీ పోటీలో ఆడి ప్రథమ స్థానంలో నిలిచినందుకు పాఠశాల పేరు రాష్ట్రస్థాయిలో నిలిపినందుకు విద్యార్థులు ఇద్దరికీ,మరియు వారిలో ఆటల నైపుణ్యాన్ని మెరుగుపరిచిన పిడి కవిత కు అభినందనలు తెలిపినారు.

అమరవీరుల బహిరంగ సభను జయప్రదం చేయాలి



నల్లబెల్లి, నవంబర్ 06 (జనంసాక్షి):ఈ నెల12న మేడపల్లిలో నిర్వహించే అమరవీరుల బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ పిలుపునిచ్చారు.నవంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాల్లో అమరులైన విప్లవ యోధుల ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని, నవంబర్ 12న మేడపల్లిలో జరిగే బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఏళ్లబోయిన ఐలయ్య, రాజబోయిన సాంబయ్య, సల్వాల రమేష్, పనికర రవి, జితేందర్, నాగరాజు, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పంచాయతీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు.

చెన్నారావుపేట ఎస్సై పొన్నాల గోవర్ధన్



చెన్నారావుపేట, నవంబర్ 6 (జనం సాక్షి): గ్రామాలలో పంచాయతీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చెన్నారావుపేట ఎస్సై పొన్నాల గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో పంచాయతీల పేరుతో కొందరు పెద్దమనుషులు ప్రజల నుంచి డిపాజిట్‌లు వసూలు చేస్తూ, జరిమానాలు విధిస్తూ అక్రమ పంచాయతీలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి చర్యలు చట్టవిరుద్ధమని, ఎవరికి కోర్టుల మాదిరిగా తీర్పులు ఇచ్చే అధికారం లేదని హెచ్చరించారు. డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడటం, మోసపూరితంగా వసూళ్లు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం, దాడులు చేయడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత బిఎన్ఎస్ సెక్షన్ల ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులు ఎవరైనా డిపాజిట్ల పేరుతో డబ్బులు డిమాండ్ చేసినా, అక్రమంగా జరిమానాలు విధించినా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై గోవర్ధన్ హెచ్చరించారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల దీక్షకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత 25 రోజులుగా దీక్ష చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల శిబిరాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎంలు దీక్షలో ఉంటే గ్రామాల్లో సామాన్యులు వైద్య సేవలు అందక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సమస్యలు గాలికొదిలేసి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. ఎన్‌హెచ్ఎంలలో మహిళలు ఎక్కువగా ఉన్నా ప్రసూతి సెలవులు కూడా ఇవ్వడం లేదని, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

మొగుళ్ళపల్లి పీఎస్, చిట్యాల సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ సంకీర్త్

- బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి: జిల్లా ఎస్పీ



మొగుళ్ళపల్లి/చిట్యాల, నవంబర్ 06(జనం సాక్షి):జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ శుక్రవారం మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను, చిట్యాల సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు మరియు స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, విధుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలి

తాగునీటి పొదుపు, ఇంకుడు గుంతలపై సర్పంచులకు అవగాహన



మల్హర్, నవంబర్ 06(జనం సాక్షి) తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ క్రాంతికుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమీక్షా సమావేశం, సర్పంచుల సామర్థ్యాల పెంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు గ్రామస్థాయిలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సర్పంచులకు అవగాహన కల్పించారు.తాగునీటి పొదుపు, రబీ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం తగ్గింపు, పశువుల కోసం క్యాటిల్ ట్రఫ్స్ నిర్మాణం, విద్యుత్ పొదుపు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ సూచించారు.పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బండారి నర్సింగం, గడ్డం క్రాంతి, చంద్రగిరి సంపత్, మేకల రాజయ్య యాదవ్, అబ్బినవేణి లింగస్వామి యాదవ్, కుంభం రజిత, బెల్లంకొండ జ్యోత్స్న, సరీన్ రావుతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు

ఏవో బన్న రజిత



నల్లబెల్లి, నవంబర్ 06 (జనంసాక్షి): ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత రైతులకు సూచించారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్, ఖేతీ బచావో అభియాన్ పై రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్య, వేప కషాయాల వంటి సహజ ఉత్పాదకాలను వినియోగించాలని తెలిపారు. సాగు భూముల సంరక్షణ, భూసార పరిరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో యాసంగిలో నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అబ్బరబోయిన లలిత సురేష్, వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వభాను, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

దీపావళికి ఎయిర్‌టెల్ పేరుతో సైబర్ నేరాగాళ్లు మోసాలు

మహదేవపూర్:నవంబర్ 6 (జనంసాక్షి): సైబర్ నేరాగాళ్లు దీపావళి పండుగ పేరుతో ఓకోత్త మోసానికి తేరలేపరని సైబర్ నేరాగాళ్ల మోసానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ఎయిర్‌టెల్ ప్రతి ఒక్కరికి రూ. 2 వేలు ఇస్తుందంటూ ఇవి కేవలం సైబర్ నేరాగాళ్ళు పంపుతున్న లింక్స్ ఎస్ఎంఎస్ ద్వారా. ఎయిర్‌టెల్ టెలికాం సమస్త కాదని వాట్సాప్ మరియు ఎస్ఎంఎస్ ల ద్వారా ప్రజలకు ఈ లింకులు అందించి సైబర్ నేరాలకు పాల్పడడం జరుగుతుందని ఇలాంటి లింకులు ఓపెన్ చేయకూడదని అలాగే ఈ సైబర్ నేరాలకు పాల్పడే లింకులను ఇతరులకు లేదా వాట్సాప్ ద్వారాఇతర గ్రూపులో షేర్ చేయకూడదని దీపావళి పండుగ ఆఫర్ పేరుతో వచ్చిన లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇది ఎయిర్‌టెల్ అధికారిక వెబ్సైటుకి సంబంధించింది కాదు. ఆ లింకుపై క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని నగదు చోరికి గురయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి లింకులపై క్లిక్ పేరులకు షేరు చేయవద్దని మహదేవపూర్ ఎస్సై సాంబమూర్తి తమ ప్రకటనలు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొండపర్తిని ఆకస్మిక తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి) :హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య గారు కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫార్మసీ స్టోర్‌ను సందర్శించి మందుల నిల్వలు, మందుల పంపిణీ రికార్డులు, వాటి నిర్వహణ తీరును తనిఖీ చేశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం కేంద్రంలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు , సాధారణ టీకాల కార్యక్రమం, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం , టీబీ ముక్త్ భారత్, హెచ్‌ఐవీ/ఎయిడ్స్ నివారణ కార్యక్రమాలు, జాతీయ వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధికారి మరియు సిబ్బందికి ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు.

హనుమకొండ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిత



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి) :హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య గారి ఆదేశాల మేరకు, ప్రోగ్రామ్ ఆఫీసర్ హనుమకొండ పట్టణంలోని స్కానింగ్ కేంద్రాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కానింగ్ కేంద్రాల్లో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలవుతున్న తీరును పరిశీలించి, సంబంధిత రికార్డులు, రిజిస్టర్లు, స్కానింగ్ వివరాలు అవసరమైన అనుమతి పత్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ కేంద్రం తప్పనిసరిగా పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలను పాటించాలని, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, లింగ నిర్ధారణ వివరాలను వెల్లడించడం చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. అలాగే స్కానింగ్‌కు సంబంధించిన రికార్డులు, ఫారమ్ ఎఫ్ తదితర రిజిస్టర్లను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని తెలుపుతూ ప్రతి రోజూ ఫారమ్ ఎఫ్ వివరాలు ఆన్లైన్‌లో అప్ డేట్ చేయాలని పేర్కొన్నారు. స్కానింగ్ కేంద్రాలు చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్‌తోనే కార్యకలాపాలు నిర్వహించాలని, కేంద్రాల్లో పీసీపీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లల జనన నిష్పత్తిని కాపాడటం, లింగ వివక్షను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ప్రతి స్కానింగ్ కేంద్రం తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లాలో విచ్చలవిడిగా రేషన్ బియ్యం దందా

ప్రజల ఆకలి తీర్చాల్సిన బియ్యం అక్రమార్కుల జేబుల్లోకి..?

రేషన్ డీలర్ల నుంచి నేరుగా దళారుల చేతుల్లోకి రేషన్ బియ్యం..

మామూళ్ల మత్తులో యథేచ్ఛగా సాగుతున్న దందా అంటూ ఆరోపణలు.. అధికారుల నిఘా ఎక్కడ..?



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి): పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సన్న రేషన్ బియ్యం అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారుతోందనే ఆరోపణలు జిల్లాలో కలకలం రేపుతున్నాయి. పేదలకు ఉచితంగా లేదా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందించాల్సిన సన్న రేషన్ బియ్యం కొందరు అక్రమార్కుల చేతుల్లోకి చేరి వ్యాపార సరుకుగా మారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడంతో రేషన్ దందా నిర్వహించడానికి దళారులకు సులువుగా మారుతుంది ఒకే నెలలో మూడు నెలల సంపాదన సంపాదించుకోవచ్చని అధికారులకు మామూలు ఇస్తున్నామని ప్రజా ప్రతినిధులు మా చెప్పు చేతుల్లోనే ఉన్నారని అంటూ మాకు అడ్డు ఎవరు అనే రీతిలో రేషన్ దళారులు రేషన్ దందా నిర్వహిస్తున్నట్లు పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి

డీలర్ల నుంచి సాదాసీదాగా దళారుల చేతుల్లోకి..!

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న సన్న రేషన్ బియ్యంలో కొంతమొత్తం పక్కదారి పడుతోందని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు రేషన్ కార్డుదారుల నుంచి, మరికొందరు డీలర్ల వద్ద నుంచి దళారులు కిలోకు సుమారు రూ.15 చొప్పున బియ్యం కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా సేకరించిన బియ్యాన్ని నిల్వ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

రేషన్ దళారులు నూకలుగా మార్చి కొత్త వ్యాపారం..!

మరికొందరు అక్రమ వ్యాపారులు రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సాధారణ బియ్యాన్ని నూకల రూపంలోకి మార్చి అధిక ధరలకు విక్రయించడం ద్వారా అక్రమ వ్యాపారానికి కొత్త మార్గాలు అనుసరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ అక్రమ వ్యాపారానికి అధికారులు ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికారులకు ప్రజా ప్రజలకు మామూళ్లు ఇస్తున్నామంటూ కొందరు దళారులు బహిరంగంగానే దందా సాగిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది. హనుమకొండ జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలు, కొనుగోళ్లు, విక్రయాలపై పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అప్పుడే రేషన్ దందాకు అడ్డు కట్టబడుతుందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమైఅక్రమ రేషన్ బియ్యం దందాకు అడ్డుకట్ట వేస్తారా..? రేషన్ దందా చేసుకోమని దళారులకు అధికారులు అండగా నిలుస్తారా..? అన్నది వేచి చూద్దాం

అమరుల త్యాగాల స్ఫూర్తితో పోరాడుదాం-కామ్రేడ్ భూక్య బిలా

(కృష్ణ)ప్రతిఘటన పోరాట వారసుడి ఆశయాలను కొనసాగిద్దాం!

సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసి జిల్లా, డివిజన్ నాయకులు కా,,ఆలకుంట్ల సాయిలు, కా,,జోగ రణదీర్.



గూడూరు,నవంబర్06(జనంసాక్షి):అమరవీరులు చేసిన తమ ప్రాణ త్యాగాల స్ఫూర్తితో దేశ విముక్తికై పోరాడాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసి జిల్లా,డివిజన్ నాయకులు కామ్రేడ్ అలకుంట్ల సాయిలు, జోగ రణధీర్ లు అన్నారు.నవంబర్ 1నుండి 7వరకు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా గూడూరు మండలం ఊట్ల గ్రామంలో కామ్రేడ్ కృష్ణ స్మారక స్తూపంపై జెండా ఆవిష్కరణను కా,, భీమ్నా(కృష్ణ తమ్ముడు) చేశారు.అనంతరం ఊట్ల గ్రామంలో కా,, కృష్ణ తల్లి, దంప్రులు యాకమ్మ,లచ్చి రామ్ లకు జన్మించిన సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ దళ సభ్యులు కా,, కృష్ణ స్థూపం వద్ద సభకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు,నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ దళ సభ్యులు,బంజార గిరిజన ముద్దు బిడ్డ అయిన కా,, కృష్ణ 1999లో పాము కాటు తో మరణించాడనీ, కా ,,కృష్ణ పేద ప్రజల కోసం, పీడిత ప్రజల మద్దతు కోసం,నిరంతరం పోరాడిన విప్లవ దళ సభ్యులని కొనియాడారు.పార్టీ పిలుపు మేరకు అనేక పోరాటాల్లో చురుకుగా పాల్గొనే వాడని గుర్తుచేశారు.తన కుటంబ సమస్య ఉన్నా సామాజిక న్యాయం చేయాలని కృషి చేశాడని,ఆయన మన మధ్య లేకపోయినా,ప్రజా ఉద్యమాల పట్ల నిబద్ధత కలిగిన వాడనీ తెలిపారు. కా,, కృష్ణ ఆశయాలను కొనసాగిద్దామని దోపిడీ, పీడన,అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు కా,, పడిగ శ్రీను,జనార్దన్, నారాయణ,శ్రీకాంత్, మల్లేశం, ఉప్పలయ్య, చంద్రయ్య, వీర్య,నరేష్, రమేష్, వీరాస్వామి, లక్ష్మన్ చారి,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని తక్షణమే రైతులకు పంచాలి: డి హెచ్ పి ఎస్ నాయకులు నిమ్మల



ఎల్కతుర్తి నవంబర్06 జనం సాక్షి శుక్రవారం రోజున స్థానిక తాసిల్దార్ కార్యాలయములో డిప్యూటీ తహసిల్దార్ రమేష్‌కు నిమ్మల మనోహర్. డిమాండ్ లేటర్ ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యములో కమిటీ లు వేసిన వెంటనే భూములు పశీచాలనీ అన్నారు గుంటూరు పల్లి ,దండేపల్లి గ్రామాలకు చెందిన భూ బాధితుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను భూ బాధితుల భూముల విషయాలపై సర్వే నంబర్ 439 లో 200 మంది రైతులకు 15గుంట లు చొప్పున దండేపల్లి గుంటూరుపల్లె గ్రామాలకు చెందిన రైతులకు పట్టాలు ఇవ్వగా ఇచ్చినప్పటి నుండి మోక మీద ఉండేవిధంగా తాసిల్దార్ అధికారులు వీఆర్వోలు చూపెట్టలేకపోయారని శ్రీఆ భూములను వన్ బి లో ఎక్కకుండా చేశారని నిమ్మల మనోహర్ తెలిపారు రైతులకు భూ యజమాన్య హక్కులను కల్పించాలని అదేవిధంగా గ్రామంలో 439 సర్వే నంబర్లు 170 ఎకరాలు ఉండగా 90 ఎకరాలు మాత్రమే పంపిణీ చేసినట్లు అన్నారు మిగతావి గుంటూరు పల్లెలో 45 ఎకరాలు ఉండగామిగిలిన 35 ఎకరాల భూమిని గ్రామస్తులు వివిధ రకాల పంటలు వేసుకున్నారని అన్నారు.డిప్యూటీ తహసిల్దార్ రమేష్ కు రాతపూర్వకంగా రాసి వేడుకున్నట్లు ఈ సందర్భంగా నిమ్మల మనోహర్ విలేకర్ల సమావేశములో అన్నారు..

కాంగ్రెస్ ఎంపి పర్యటనలో టిఆర్ఎస్ పార్టీ నాయకులను పిలువడం సమంజసమా

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుల ఆగ్రహం



మహాదేవపూర్: నవంబర్ 5 (జనంసాక్షి): రాష్ట్రంలోని పార్టీలు అన్ని తిరిగి చివరికి కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకొని నెంబర్ ఆఫ్ పార్లమెంట్ పదవి కట్టబెడితే పెడితే, పార్లమెంట్ స్థానం గెలుపే లక్ష్యంగా తన భుజాలపై వేసుకొని ఎంపీగా వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై బురద జల్లడం అంటే కంచేచేను మేసేలా వంశీకృష్ణ వ్యవహరిస్తున్నారని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు తోపాటు మండల ఎస్సీ సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రోజు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్రి శివరాజ్, కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య, మంత్రి శ్రీధర్ బాబు పై గడ్డం వంశీకృష్ణ సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు, కాళేశ్వరం దేవస్థానము డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుర్రిశివరాజు, మాట్లాడుతూ, వంశీకృష్ణ స్వర్గీయులు మితాత నుండి మొదలుకొని మీ నాన్న నేడు మీకు కాంగ్రెస్ పార్టీ పదవులు కట్టబెట్టడం జరిగిందన్న విషయాన్ని మర్చిపోయి, మీకు అండగా ఉన్న మంత్రిపై బురద జల్లడం బాధాకరమని, అప్పుడు టిఆర్ఎస్ బిజెపి లో కొనసాగినా కూడా తిరిగి మీకు స్వాగతించి పదవులు కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ మంత్రి శ్రీధర్ బాబు అన్న విషయం మర్చిపోయి కేవలం సామాజిక మాధ్యమంలో మంత్రిపై దుష్ప్రచారం కొరకు, టిఆర్ఎస్ నాయకులను మీ కార్యక్రమాలకు పిలుచుకొని కాంగ్రెస్ పార్టీ మరియు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై అసత్యపు ప్రచారాలు చేయడం కోసమే మంథని నియోజకవర్గంలో వంశీకృష్ణ పర్యటనలు భాగంగా మల్హర్ మహాబుతారం మండలాల నుండి కొన్ని కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ప్రస్తుత టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను తమ కార్యక్రమాలకు పిల్చుకోబడిన చిత్రాలను అలాగే సామాజిక మాధ్యమాల్లో మంత్రిపై బురదజల్లే విధంగా పెట్టిన పోస్టులను లేతకారి రాజబాబు ఈ మీడియా సమావేశంలో చూపెట్టడం జరిగింది. స్థానిక సర్పంచ్‌కు పిలువకుండా ప్రోటోకాల్ మాట్లాడే ఎంపీ వంశీకృష్ణ, అక్కడ టిఆర్ఎస్ ప్రతినిధులు ఎందుకు ఉన్నారు అక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు లేదా అని సూటిగా ప్రశ్నించారు. స్థానిక దళిత మహిళా సర్పంచ్ అయి ఉన్నప్పటికీ, అధికార పార్టీ కాంగ్రెస్ ఎంపీ అలాగే రాష్ట్ర మంత్రి నియోజకవర్గంలో పర్యటించే క్రమంలో, పార్టీ నాయకులు కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యక్రమాలకు పిలుచుకుంటే ఫోటో కాల్ ఎలా వస్తుంది అని ప్రశ్నించారు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, స్వర్గీయులైన కాకా నుండి మొదలుకొని మీ తండ్రిగారైన వివేక్ అలాగే ఎంపీ అయిన మీరు ఏ ఒక్క దళితునికి ఇక్కడి నుండి పార్లమెంట్ వరకు ఏదైనా సహాయం చేశారా. చెప్పాలని మంచినీళ్ల దుర్గయ్య ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య. ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతగారి రాజబాబు. మండల ప్రధాన కార్యదర్శి బుర్రి శివరాజ్, సర్పంచ్,హసీనాబాను అక్బర్ ఖాన్, మండల నాయకులు కోట సమ్మయ్య. చేకుర్తే శంకరయ్య, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు ఓడేటి పద్మ , దొడ్ల అశోక్, నాయకులు సంతోష్, మహాదేవపూర్ టౌన్ అధ్యక్షులు ఎండి, నయ్యుమ్ రాఘవేంద్ర మైనార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్ రార్ ఖురైషి, కొండ గొర్ల సంతోష్, గారే శంకరయ్య, కడార్ల నాగరాజు, అయిత తిరుపతిరెడ్డి, సురేష్ లింగాల సుందర్ ,మమ్మద్, తోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదులో
ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఎమ్మెల్సీ ఎన్నికల కో-కోఆర్డినేటర్ మామిండ్ల శ్రీనివాస్



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 06 (జనం సాక్షి) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ ఎన్ని కల కో-కోఆర్డినేటర్ మామిండ్ల శ్రీనివాస్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరునమోదు కార్యక్రమం చురుగ్గా కొనసాగింది. ఎమ్మెల్సీ ఎన్ని కల కో-కోఆర్డినేటర్ మామిండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 6, 7, 8, 9వ వార్డుల పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ డిగ్రీ అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వారికి ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రాము ఖ్యతనువివరించి,వారిని ఎన్రోల్మెంట్ చేయించడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును వినియో గించుకునేలా నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల కో-కోఆర్డినేటర్ మామిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరు నమోదులో భాగస్వాములు కావాలని నిర్వాహ కులు కోరారు. స్టేషన్ ఘన్‌పూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, మున్సిపాలిటీ పరిధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును తప్పని సరిగా నమోదు చేసు కోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల గొంతుకను వినిపిం చేందుకు ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్ప నిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ లు సోదరపెల్లి సంపత్ రాజ్, సుమలత, నాయకులు సింగా పురం రాజయ్య,రాఘవ రెడ్డి, ఐలపాక శ్రీనివాస్, బస్కుల ఎల్లయ్య, మడికంటి రవీందర్, భాస్కుల నాగరాజు, రాజు, ఆకుల నాగరాజు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

ఎంపీ వంశీకృష్ణ లేఖను ఖండించిన సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్



మల్హర్, నవంబర్ 06(జనం సాక్షి) గణపతి సచ్చిదానంద స్వామీజీ మంథని పర్యటనపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ రాసిన లేఖను మల్హర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, చిన్నతూండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కొయ్యూరులో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని, ఆయనపై విమర్శలు చేయడం సరికాదన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలపై రాజకీయ విమర్శలు చేయడం తగదని, మంథని పర్యటనల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులను కలుపుకొని వెళ్లాలని ఎంపీకి సూచించారు. ఎంపీ వ్యవహారశైలిపై కాంగ్రెస్ అధిష్ఠానానికి ఆధారాలతో ఫిర్యాదు చేస్తామని, మంత్రి శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సర్పంచులు బండి స్వామి, చంద్రగిరి సంపత్, బెల్లంకొండ జ్యోత్స్న సరీన్ రావు, మేకల రాజయ్య, అబ్బినవేణి ఓదెలు, బొమ్మ రజిత రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రాహుల్, కిషన్ నాయక్, దుద్దిళ్ల సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మచ్చలేని ఝాన్సీ రెడ్డి పై బురద చల్లితే ఊరుకోం

ఝాన్సీ రెడ్డిపై ప్రతిపక్షాల ఆరోపణలు సరికాదు



తొర్రూరు, నవంబర్ 6 (జనం సాక్షి) :పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిపై ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది కోవర్టులు ఆరోపణలు చేయడం సరికాదని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్ధసాని సురేష్‌లు విమర్శించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు రాజకీయాల్లో రాకముందే తొర్రూరు డివిజన్ కేంద్రంలో కోట రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించారని, పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు చేశారని, ఝాన్సీ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ మంత్రి దయాకర్ రావు కోవర్టులు దుష్ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సోషల్ మీడియా,ఇతర పత్రికలలో వచ్చే కథనాలను పాలకుర్తి ప్రజలు నమ్మరని అన్నారు.ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లపు యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాస్, చెవిటి సదాకర్ జాటోత్ రవి నాయక్ ,సోమవారం ఐలయ్య, ఎనగందుల శ్రీనివాస్, జాటోత్ సురేష్, దొంగరి శంకర్, వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఇన్ స్టక్టర్, ఆయాలకు నియామక పత్రాలు అందజేత



చెన్నారావుపేట, నవంబర్ 6 (జనం సాక్షి): ఫ్రీ ప్రైమరీ పాఠశాలలకు సంబంధించిన ఇన్ స్ట్రక్టర్, ఆయాలకు నియామక పత్రాలను చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మలు అందించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డిలు జారీ చేసిన నియామక పత్రాలను వారికి అందజేశారు. ఎల్లాయగూడెం గ్రామ ఫ్రీ ప్రైమరీ పాఠశాల ఇన్ స్ట్రక్టర్‌గా శనిగరం సమత, ఆయాగా గోల్కొండ మిత్ర, తిమ్మరాయిని పహాడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీ ఫ్రీ ప్రైమరీ పాఠశాల ఇన్ స్ట్రక్టర్‌గా చాగంటి జ్యోత్స్న, ఆయాగా చిలువేరు మానస, కోనాపురం గ్రామ ఫ్రీ ప్రైమరీ పాఠశాల ఇన్ స్ట్రక్టర్ గా కోరె స్రవంతి, ఆయాగా ఈసంపెల్లి హైమలకు నియామక పత్రాలను అందించినట్లు తెలిపారు. చెన్నారావుపేట గ్రామ ఫ్రీ ప్రైమరీ పాఠశాలకు సంబంధించిన ఇన్ స్ట్రక్టర్, ఆయాకు సంబంధించిన నియామక పత్రాలు రాలేదని రాగానే వాటిని కూడా ఎంపికైన వారికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీఆర్పీలు బాలు, శిల్ప, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ పాల్గొన్నారు..

సర్పంచ్ సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గోవిందరావుపేట
నవంబర్06(జనం సాక్షి) : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మండలంలోని పసర గ్రామంలోని శుక్రవారం నాడు 2వ వార్డులో పసర సర్పంచ్ భూక్య సుమలత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మరింత పారదర్శకంగా,సులభంగా రేషన్ సరుకులు అందించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ సభ్యురాలు జక్కు సదాలక్ష్మి,ముద్దబోయిన విమల,గొంది కిరణ్,రణదీప్ గౌడ్. లబ్ధిదారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దండేపల్లి గ్రామ పంచరాయి భూ బాధితులకు

అడిషనల్ కలెక్టర్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు డిమాండ్



ఎల్క తుర్తి నవంబర్ 06(జనం సాక్షి): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 439లో ఉన్న పంచరాయి భూ బాధితులకు అడిషనల్ కలెక్టర్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు డిమాండ్ చేశారు. భూమిని సాగు చేసుకుంటూ అనుభవంలో ఉన్న రైతులకు భూభారతి ద్వారా పట్టాలు మంజూరు చేస్తామని, పట్టా పుస్తకాలు ఉండి భూమి అనుభవంలో లేని వారికి భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి చూపిస్తామని అడిషనల్ కలెక్టర్ హామీ ఇచ్చారని . రెవెన్యూ అధికారులు తక్షణమే అమలు చెయ్యాలని వారుడిమాండ్ చేశారు. అదేవిధంగా భూ బాధితులందరి భూ యాజమాన్య హక్కులను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి, అర్హులైన వారందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ కార్యదర్శి కామెరా లక్ష్మణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రేణుకుంట్ల సాంబయ్య, సామాజిక కార్యకర్త ఎర్రోళ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

మచ్చాపూర్ గ్రామంలో భూముల రీ సర్వే కార్యక్రమం



గోవిందరావుపేట నవంబర్ జనం సాక్షి :మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు భూముల రీసర్వేను పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే లో భాగంగా స్పెషల్ డ్రైవ్ మచ్చాపూర్ గ్రామాన్ని సెలక్షన్ చేయడం జరిగింది.రీ భూ సర్వే కార్యక్రమం మచ్చాపురం సర్పంచ్ జంపాల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. అధికారులు ఏడి కిషన్ ప్రసాద్,డిఐ గుణవత్ రావు, గోవిందరావుపేట మండల ఎమ్మార్వో కుసుమ రవీందర్ ఆర్ ఐ నూతన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గ్రామంలో జరుగుతున్న రీ సర్వే విషయాలను మరియు ఏ విధంగా జరుగుతుందని తెలుసుకోవడానికి శుక్రవారం నాడు మచ్చాపూర్ గ్రామానికి సర్వే ని పర్యవేక్షించినారు. గ్రామంలోని భూములు, కాలువలు, చెరువులు,రైతులు యొక్క భూ హద్దులు ప్రతి ఒక్కటి స్పష్టంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నూతన్,సర్వేర్ మనోహర్. విఆర్ఓ సునీత భరత్, కుమ్మరి కుంట రాజయ్య ఊట్ల లక్ష్మయ్య జంపాల శ్యాంసుందర్ సోమసాని నారాయణస్వామి వంగరి ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అధిక లోడు లారీల వల్ల పొంచి ఉన్న ప్రమాదం



గోవిందరావుపేట నవంబర్06(జనం సాక్షి) : మండలంలో 163వ జాతీయ రహదారిపై పరిస్థితి ప్రమాదకరంగా మారింది. జాతీయ రహదారిపై అధికలోడుతో వెళ్తున్న ఇసుక లారీల వల్ల, రహదారిపై వేసిన చిన్న స్పీడ్ బ్రేకర్ల వల్ల మునుముందు గ్రామాలలో ఉన్న భవనాలకు పెను ప్రమాదం వాటిల్లు తుందని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. అధిక లోడుతో అధిక స్పీడుతో రహదారిపై వెళుతున్న క్రమంలో స్పీడ్ బ్రేకర్ల కాడ నెమ్మది కాకపోవడం వల్ల అధిక వైబ్రేషన్ రావడంతో పక్కనే ఉన్న బిల్డింగులు పెచ్చులు ఊడుతున్నాయని భవనాల యజమానులు అంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే పసర గ్రామంలో చౌరస్తా నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న భవనాల పరిస్థితి దారుణంగా ఉంది.స్లాబుల పెచ్చులు పెచ్చులుగా రాలిపోయి, ఇనుప చువ్వలు బయటపడ్డాయి. గోడలకు పగుళ్లు వచ్చి, స్లాబు ఏ క్షణాన కూలిపోతుందో తెలియక ప్రజలు భయంతో బతుకుతున్నారు.జాతీయ రహదారిపై భారీ వాహనాలు అత్యధిక లోడుతో దూసుకుపోతుండటమే దీనికి కారణమని స్థానికులు అంటున్నారు. పెద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే భారీ వాహనాలు నెమ్మదిగా వెళ్తాయని, స్లాబులు కదలకుండా ప్రాణాలకు రక్షణ ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి పెద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధి పనులకే ప్రాధాన్యమివ్వాలి

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే సిమెంట్
- త్వరలో అర్హులకు నూతన పింఛన్లు
- వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 06(జనం సాక్షి):- గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకే ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. పేదల సంక్షేమంతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.శుక్రవారం వెంకటాపూర్ మండలం నారాయణగిరిపల్లెలో ఐటీడీఏ ఏటూరునాగారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రారంభించారు. అనంతరం రామాంజపురం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ ఎస్‌సీపీ, ప్లెయిన్ నిధులు రూ.135 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలను మంత్రి ప్రారంభించారు. అలాగే సీఆర్ఆర్ 2025--26 నిధులు రూ.150 లక్షల అంచనా వ్యయంతో రామాంజపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వినాయక రైస్‌మిల్ పంచముఖాలయం వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. తదనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నారాయణగిరిపల్లె గ్రామపంచాయతీ అభివృద్ధికి ఇప్పటివరకు దాదాపు రూ.కోటిన్నర నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వాడలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించేందుకు పాలకవర్గం సమావేశమై తీర్మానాలు చేయాలని సూచించారు. ఆలయాలకు వెళ్లే దారులతోపాటు గ్రామ అవసరాలను ప్రాధాన్య క్రమంలో గుర్తించి ప్రతిపాదనలు అందజేస్తే, ఆయా పనులకు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాల భవనాలు, పాఠశాల ప్రహరీలు, యువతకు గ్రంథాలయ భవనం, చెరువుల కాలువలు తదితర అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించాలని తెలిపారు. గ్రామంలో వివాహాలు నిర్వహించుకునేందుకు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఇళ్లు లేని అర్హులను గుర్తించి వారికి కూడా ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తోందని పేర్కొన్నారు. నిర్మాణ వ్యయం పేదలకు భారం కాకుండా తక్కువ ధరకు సిమెంట్ అందించే సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.బహిరంగ మార్కెట్‌లో బస్తా సిమెంట్ ధర దాదాపు రూ.300 నుంచి రూ.350 వరకు ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.230 నుంచి రూ.250కే అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంట్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి, ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేలా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో కొత్తగా దాదాపు నాలుగున్నర లక్షల మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి కొత్త లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో రేషన్‌కార్డులు పొందని అర్హులకు కూడా నూతన కార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు సులభంగా వెంట తీసుకెళ్లేందుకు అనువుగా స్మార్ట్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు.కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని మంత్రి పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించడం ద్వారా వారికి కుటుంబంలో భద్రతతోపాటు గౌరవం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వారంలో మూడు నుంచి నాలుగు రోజులు ములుగు జిల్లాలోనే పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు మంత్రి తెలిపారు. సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఆదర్శ గ్రామంగా ఎంపికైతే రూ.కోటి నిధులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, తహసిల్దార్ గిరిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో రూ.7.43 కోట్ల ఖర్చు.. రూ.6 లక్షల రికవరీ

ప్రజా వేదికకు హాజరుకాని మేట్లను తొలగించాలి - డీఆర్డీఓ బానోత్ దత్తరాం



కెరమెరి,నవంబర్ 6(జనంసాక్షి) ఉపాధి హామీ పథకం కింద మండల వ్యాప్తంగా చేపట్టిన పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సామాజిక తనిఖీల్లో గుర్తించిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ బానోత్ దత్తరాం అధికారులను ఆదేశించారు. డబుల్ జాబ్ కార్డులను తొలగించడంతో పాటు, ప్రజా వేదికకు హాజరుకాని మేట్లను విధుల నుంచి తొలగించాలని సూచించారు. కెరమెరి ఎంపీడీఓ కార్యాలయంలో 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు మండల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. గత వారం రోజులుగా వివిధ గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందాలు పరిశీలించాయి. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులు, ఖర్చులు, కూలీలకు చెల్లించిన వేతనాలు, మెటీరియల్ వినియోగానికి సంబంధించిన వివరాలను గ్రామపంచాయతీల వారీగా ప్రజావేదికలో నివేదిక రూపంలో చదివి వినిపించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల కోసం వేతనాల రూపంలో రూ.7,06,72,015, మెటీరియల్ రూపంలో రూ.37,27,821 ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం రూ.7,43,99,836 విలువైన పనులు చేపట్టినట్లు వివరించారు. సామాజిక తనిఖీల్లో భాగంగా సుమారు రూ.6 లక్షల రికవరీ గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయికుమార్ గౌడ్, ఏపీఓ మల్లయ్య, ఏవీవో ఆంజనేయులు, ఎస్పీఎం సాయి జ్ఞానేందర్, ఎస్ఆర్పి ఏం రాజ శేఖర్, మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు, వి బి జి రాంజీ సిబ్బంది,13 మంది డిఆర్పిలు,15 మంది బిఎస్వీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టిన టేకుమట్ల మండల కాంగ్రెస్ నాయకులు



టేకుమట్ల నవంబర్ 06 జనంసాక్షి బి ఆర్ ఎస్ హయాంలో వందలాది లారీలతో ఇసుక దందా నడిపించింది మీ నాయకుడు రమణారెడ్డి కాదా వెలిశాలలో లారీ ప్రమాదంలో నిండు ప్రాణం బలైనప్పుడు ఏమైంది ఇప్పుడు నీతులు చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు మానేరు వాగులో ఇసుక అక్రమ రవాణాపై బీఆర్ఎస్ మండల నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన ఇసుక దందాను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో మానేరు వాగులో ఇసుక పేరుతో జరిగిన వ్యవహారాలు, లారీలు టిప్పర్ల ద్వారా సాగిన రవాణా, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు టేకుమట్ల మండల ప్రజలకు తెలియనివి కావని ఆయన స్పష్టం చేశారు.

గంద్ర రమణారెడ్డి హయాంలో సాగిన టిప్పర్ల ఇసుక దందా

మాజీ ఎమ్మెల్యే గంద్ర రమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మానేరు వాగు పరిధిలో రాత్రింబవళ్లు వందలాది లారీలు టిప్పర్లతో ఇసుక తరలింపు జరిగిందని కృష్ణారెడ్డి ఆరోపించారు. వెంకట్రావుపల్లి (బి), కలికోట తదితర ప్రాంతాల్లో ఇసుక రవాణా ఏ స్థాయిలో సాగిందో, ఒక్కో లారీకి ఎంత వసూలు చేశారో, ఆ వ్యవహారాలతో ఎవరెవరు లబ్ధి పొందారో బీ ఆర్ ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఇసుక రవాణాపై నోరు మెదపని నాయకులు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో జరిగిన ఇసుక రవాణా వ్యవహారాలపై సమగ్రంగా చర్చించేందుకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు.

వెలిశాలలో లారీ ప్రమాదంలో ప్రాణం కోల్పోయిన వ్యక్తి సంగతేంటి

బీఆర్ఎస్ నాయకులకు నిజంగా ప్రజల ప్రాణాలపై ప్రేమ ఉంటే, తమ పాలనలో వెలిశాల గ్రామంలో ఇసుక లారీ ఢీకొని బూడిగా జంగాల సోదరుడు ప్రాణాలు కోల్పోయిన ఘటనకు సమాధానం చెప్పాలని కృష్ణారెడ్డి నిలదీశారు. లారీలు టిప్పర్ల వేగానికి ఒక నిండు ప్రాణం బలై, ఒక కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయినప్పుడు బాధిత కుటుంబానికి అండగా నిలబడింది ఎవరు అప్పుడు ఎందుకు స్పందించలేదు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించిన టిప్పర్ల రవాణాను ఎందుకు నియంత్రించలేకపోయారు అని ప్రశ్నించారు.

దేవస్థానం అభివృద్ధిని కూడా రాజకీయాలకు వాడుకుంటారా

భూపాలపల్లి ఎమ్మెల్యే కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానన్ని మరో యాదగిరిగుట్టగా చేయాలని సంకల్పంతో ముందుకు పోతుంటే ఇసుక దోపిడీగా చిత్రీకరించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని కృష్ణారెడ్డి మండిపడ్డారు. దేవస్థానం అభివృద్ధి పనుల పేరుతో ప్రజల్లో అపోహలు సృష్టించడం, దేవుడి పేరును రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం తగదన్నారు. నిజంగా ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ఆధారాలతో అధికారులకు ఫిర్యాదు చేయాలని, అలా కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

స్థానిక ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తు పనిచేస్తున్న ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ, అసత్య ప్రచారంతో రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నాయకులు చూస్తే టేకుమట్ల ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహించే ప్రభుత్వం కాదని, ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లు ఆధారాలు లభిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకునే ప్రభుత్వం అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరిగా అక్రమాలను చూసీచూడనట్లు వదిలేసే పరిస్థితి ఇప్పుడు లేదన్నారు.

ముందు మీ పదేళ్ల పాలనపై సమాధానం చెప్పండి

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేసే ముందు తమ పదేళ్ల పాలనలో మానేరు వాగులో జరిగిన ఇసుక రవాణా వ్యవహారాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని కృష్ణారెడ్డి సవాల్ విసిరారు. ఎన్ని టిప్పర్లు తిరిగాయి ఇసుక రవాణా ద్వారా ఎంత ఆదాయం వచ్చింది నిబంధనలు ఎలా అమలయ్యాయి వెలిశాల ఘటనలో ప్రాణం కోల్పోయిన వ్యక్తి కుటుంబానికి ఎవరు అండగా నిలిచారు అనే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. గతంలో జరిగిన వ్యవహారాలను ప్రజలు మరిచిపోయారని అనుకోవద్దని, రాజకీయ విమర్శల పేరుతో చరిత్రను చెరిపేయలేరని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకొని, ఆధారాలతో మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రతి ఆరోపణకు వాస్తవాలతో, ప్రజల మధ్యే గట్టిగా సమాధానం చెబుతామని తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు (ఆర్.ఎం.పి పి.ఎం.పి జిల్లా అధ్యక్షులు) కత్తి సంపత్, మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కిరణ్ రావు, మండల నాయకులు బిక్కినేని సంపత్ రావు, ఎలబోయిన రాజేందర్, వంగ నరేష్, బండి రవి, సర్పంచులు కూర వెంకటరాజి రెడ్డి, కుర్రె మల్లయ్య, , పెరుమాండ్ల చంద్రకళ మొగిలి, నాంపల్లి వీరేశం గునుగంటి రజని మహేందర్, గంధం సారయ్య అంబాల కిరణ్ పచ్చిక దిలీప్ రెడ్డి, నేరెళ్ల రామకృష్ణ, మారం రచన శ్రీకాంత్, వంగ మమత శ్రీధర్, బొడ్డు తిరుపతి కాంగ్రెస్ నాయకులు, వరికాల కృష్ణా రావు, పోన్నమనేని ప్రవీణ్ రావు, సంగి రవి, వెల్లంపల్లి ఉపసర్పంచ్ గిసా రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



ఆత్మకూర్ నవంబరు 6 (జనం సాక్షి): హౌజ్ బుజుర్గ్ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు ముదిరాజ్ సంఘ నాయకులు నిమ్మల రాజు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మౌల, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కమలాపురం రమేష్, జిల్లా నాయకులు మార్క రజనీకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ



ఆత్మకూర్, నవంబర్ 6 (జనం సాక్షి): ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామ మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూస కుమారస్వామి కోడలు కూస అనూష కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు అయితే కఠిన చర్యలు

లైసెన్స్‌ను రద్దు చేయబడుతుంది:కాజీపేట ట్రాఫిక్ సిఐ వెంకన్న



కాజీపేట నవంబర్ 6 (జనం సాక్షి) మద్యం తాగి ప్రవేట్ స్కూల్ బస్ నడిపిన డ్రైవర్ కు (05) ఐదు రోజుల జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన(06) ఆరుగురు మైనర్ల కు (01) ఒకరోజు జువైనల్ హోం వరంగల్ పోలీస్ కమీషనర్ శ్వేత ఐ.పీ ఏస్ ఆదేశాల మేరకు,రాయల ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ మరియు న్యాయ శాస్త్ర సూచనల మేరకు మరియు సత్యనారాయణ ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో(14) పద్నాలుగు మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో (01) ఒక్కరు వ్యక్తులు మొతాదు కు మించి మద్యం సేవించి ప్రవేట్ స్కూల్ బస్ నడుపుతూ పట్టు పడగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా,(01) వ్యక్తిని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో(05) రోజుల జైలు శిక్ష విధించి పరకాల సబ్ జైలుకు పంపిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి మరియు (06) ఆరుగురు మైనర్ల ను జువైనల్ కోర్టులో ప్రవేశ పెట్టగా మేజిస్ట్రేట్ ఎండి ఫారియా (06) మైనర్లను (01) ఒకరోజు జువైనల్ హోంకు పంపనైనది .మధ్య తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలుతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కూడ కాన్సెల్ చేయబడుతుంది. అని మరియు మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లితండ్రులు ఓనర్‌లకు కూడా జైలు శిక్ష పడుతుంది అని ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న అన్నారు.

బీజేపీ అనుబంధ ఏడు మోర్చాలకు నూతన అధ్యక్షుల నియామకం

నల్లబెల్లి, నవంబర్ 06 (జనంసాక్షి): నల్లబెల్లి మండలంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అనుబంధ ఏడు మోర్చాలకు నూతన మండల అధ్యక్షులను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ తెలిపారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షుల సూచనల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. నూతనంగా నియమితులైన వారిలో యువ మోర్చా అధ్యక్షుడిగా తిమ్మాపురం శివ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా వల్లే పర్వతాలు, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా నాగిరెడ్డి రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా జన్ను మధు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా బానోత్ వీరన్న, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా జంగిలి పద్మ, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా మహ్మద్ యాకుబ్ పాషా నియమితులయ్యారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని వినయ్ గౌడ్ పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోర్చాల అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజుల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

దీపావళి వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బాణసంచా ప్రమాదాల నివారణకు 108 అత్యవసర సేవల సూచనలు



రెబ్బెన,నవంబర్06(జనంసాక్షి): రెబ్బెన: దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవడంతో పాటు ప్రజలు తమ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈఎంఆర్ఐ జీహెచ్ఎస్--108 అత్యవసర సేవల సంస్థ సూచించింది. బాణసంచా కాల్చే సమయంలో నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరింది. పండుగ సమయంలో బాణసంచా కారణంగా అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు, కంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొంది. 2025 సంవత్సరానికి సంబంధించిన గణాంకాల ప్రకారం సాధారణ రోజుల్లో అగ్నిప్రమాదాల వల్ల 1,766 మంది గాయపడగా, దీపావళి రోజున బాణసంచా ప్రమాదాల కారణంగా 1,699 మంది ప్రభావితమైనట్లు వెల్లడించింది. ఈఎంఆర్ఐ జీహెచ్ఎస్ రాష్ట్ర కార్యకలాపాల విభాగం అధిపతి బి. సుధాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని, 108 అత్యవసర సేవలు 24 గంటల పాటు ప్రజలకు సేవలందిస్తున్నాయని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆలస్యం చేయకుండా 108కు ఫోన్ చేయాలని సూచించారు. **బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి** బాణసంచాను ఇళ్లలో కాకుండా విశాలమైన



బహిరంగ ప్రదేశాల్లో కాల్చాలి. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలి. నూలు దుస్తులు ధరించాలి. వదులుగా ఉండే దుస్తులకు దూరంగా ఉండాలి. బాణసంచాను చేతిలో పట్టుకుని పేల్చకూడదు. పేలని బాణసంచాను మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదు. ప్రమాదాల నివారణకు దగ్గరలో నీరు లేదా ఇసుక అందుబాటులో ఉంచుకోవాలి.

కాలిన గాయాలపై నిర్లక్ష్యం వద్దు అగ్నిప్రమాదం లేదా కాలిన గాయాలు సంభవించినప్పుడు వెంటనే 108కు సమాచారం అందించాలి. గాయపడిన ప్రాంతాన్ని చల్లని నీటితో సుమారు 20 నిమిషాల పాటు చల్లబరచాలి. గాయాలపై మంచు, టూత్‌పేస్ట్, సిరా, క్రీములు వంటి పదార్థాలను పూయకూడదు. ఏర్పడిన బొబ్బలను పగలగొట్టకూడదు. గాయపడిన ప్రాంతాన్ని శుభ్రమైన వస్త్రంతో కప్పి వైద్య సహాయం పొందాలి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదరహితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని 108 అత్యవసర సేవల సంస్థ విజ్ఞప్తి చేసింది.

మండల పరిషత్ సమావేశం మాటలకే పరిమితమా

- గ్రామాల్లో సమస్యలు గాలికి వదిలేస్తున్న అధికారులు
- పరిష్కారానికి మార్గం చూపేదెవరు?



కొటాల నవంబర్ 06 జనం సాక్షి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిన మండల పరిషత్ సమావేశాలు నామమాత్రంగా సాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమావేశాల్లో సమస్యలు ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, వాటి పరిష్కారానికి మాత్రం ఎలాంటి స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో సంబంధిత శాఖల అధికారుల తీరు ఇందుకు నిదర్శనంగా నిలిచింది. గత సమావేశాల్లో ప్రస్తావించిన పాత సమస్యలే మళ్లీ తెరపైకి వచ్చినప్పటికీ, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సరైన చర్చ జరగలేదని తెలుస్తోంది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేశారు. మౌఖికంగా చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇకపై సమస్యలను రాతపూర్వకంగా అందజేస్తామని పేర్కొంటూ తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన మండల సమావేశాలు కేవలం సమావేశాలకే పరిమితమైతే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్



ఏటూరునాగారం, నవంబరు 06(జనంసాక్షి). కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ(ఆర్టీఏ) డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మం డలం పరిధిలోని రొయ్యూర్ గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్టీఏ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ మ ఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో రొయ్యూరు గ్రామంలో పార్టీని మరిం త బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజా సమస్యలపై పోరాడే కష్టపడే కార్యకర్తలకే గ్రామ కమిటీల్లో అవకాశాలు కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, మండల పార్టీ అధ్యక్షుడు, శంకరాజుపల్లి సర్పంచ్ దేవులపల్లి విజయ కుమార్, రొయ్యూర్ సర్పంచ్ అర్జున్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

26 రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరావాదిక సమ్మె

డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించాం ఎన్ హెచ్ ఎం జేఏసీ మురళి



ఏటూరునాగారం, నవంబర్ 06(జనంసాక్షి). తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులుగా పనిచేస్తున్న 17వేల మంది ఉద్యోగులు 20 సంవత్సరాల నుంచి నాన్న కష్టాలు పడి రోగుల పట్ల సేవలందించిన తరుణంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వాలు జీతాలు పెంచి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేసి సమాన పనికి సమాన వేతనం మహిళలకు ప్రసిద్ధి సెలవులు తో కూడిన వేతనం అలాగే 60వ జీవ ప్రకారము పెరిగిన జీతాలు వెంటనే అందజేయాలని కోరారు భారతదేశంలో ఏడు రాష్ట్రాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తూ అన్ని క్యాడర్ల ఉద్యోగులను పర్మినెంట్ చేసి హెల్త్ కార్డులు అందజేశారు అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తూ పెరిగిన జీతాలు వెంటనే ఏర్పాటు చేయాలని ప్రతి ఉద్యోగునికి హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సుమలత, మానస సంధ్య, సౌజన్య, గంగాభవాని, సత్యవతి, కౌసల్య మురళి, సుశీల, రాజేష్, దేవరాజ్, కృష్ణ, మురళి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గుస్సాడి దండారి ఉత్సవాలు

భావితరాలకు ఆదివాసీ సంప్రదాయాలను అందించాలి

గిరిజనుల ఐక్యత, సోదరభావానికి నిదర్శనం దండారి వేడుకలు

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ అఖిల్ మహాజన్





గుడిహత్నూర్: నవంబర్ 5,(జనం సాక్షి) ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు గుస్సాడి దండారి ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గిరిజనుల విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుడిహత్నూర్ మండలం సోయం గూడా గ్రామంలో నిర్వహించిన గుస్సాడి దండారి ఉత్సవాలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుస్సాడి నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వివిధ సంస్కృతులు, సంప్రదాయాల్లో ఆదివాసీ సంస్కృతికి ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. గుస్సాడి దండారి వేడుకలు కేవలం పండుగలే కాకుండా గిరిజనుల ఐక్యత, సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకలని పేర్కొన్నారు. ఒక గ్రామానికి చెందిన దండారి బృందాలు మరో గ్రామానికి వెళ్లి ఉత్సవాల్లో పాల్గొనడం గిరిజనుల మధ్య ఉన్న ఐక్యతకు నిదర్శనమన్నారు.

పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ సానాలలో ఎన్నికల అక్షరాస్యతపై వ్యాసరచన,క్విజ్ పోటీలు



సానాలా **నవంబర్ 5,(జనం సాక్షి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించేందుకు పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ సానాల పాఠశాలలో ఎన్నికల అక్షరాస్యత క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత', 'ఓటు హక్కు ప్రాముఖ్యత' అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఎన్నికల ఓటరు జాబితా తయారీ, ఈవీఎం, వీవీప్యాట్, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి, భవిష్యత్తులో ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడానికి అవసరమైన చైతన్యం కల్పించారు. ముఖ్యంగా యువ ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారు, ఉపాధ్యాయులు ఓస శ్రీనివాస్ గారు, విష్ణు గారు, చంద్రకాంత్ కుమార్ (సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు), ఉపాధ్యాయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్పృహ, ఎన్నికల పట్ల బాధ్యత, ఓటు విలువను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి ఎన్నికల ప్రాముఖ్యతను తెలుసుకొని సమాజంలో ప్రజాస్వామ్య విలువలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

దండారి ఉత్సవాలలో ఆదిలాబాద్ ఎంపీ శ్రీ. గోడం. నగేష్



సానాలా **నవంబర్ 5,(జనం సాక్షి):** కోయల్ పాండ్రి, మారుతీగూడ గ్రామాల్లో వైభవంగా దండారి ఉత్సవాలు: ఆదివాసుల నృత్యాలతో అలరించిన ఎంపీ గోడం నగేష్ ఇంద్రవెల్లి: ఆదివాసీల విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన గుస్సాడి దండారి ఉత్సవాలు ఇంద్రవెల్లి మండలంలో కోయల్ పాండ్రి మారుతీగూడ గ్రామాలలో అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని కోయల్ పాండ్రి, మారుతీగూడ గ్రామాల్లో జరిగిన ఉత్సవాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ గోడం నగేష్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామాలకు చేరుకున్న ఎంపీ గారికి ఆదివాసీలు తమ సంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పటేళ్లు, దేవరీలతో కలిసి ఎంపీ గోడం నగేష్ గారు ఎత్మాసూర్ గుస్సాడి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పటేళ్లు, దేవరీలు ఎంపీ గారిని ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం ఆదివాసీ కళాకారులతో కలిసి ఎంపీ గారు ఉత్సాహంగా సంప్రదాయ నృత్యం చేసి అందరినీ అలరించారు. సంప్రదాయాలను భావితరాలకు అందించాలి: ఎంపీ గోడం నగేష్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ గోడం నగేష్ గారు మాట్లాడుతూ.. "దండారి గుస్సాడి ఉత్సవాలు ఆదివాసీల ప్రత్యేక గుర్తింపునకు చిహ్నం. ఈ సంప్రదాయం ఎక్కడా పుస్తకాలలో రాయబడలేదు. ఒకరిని చూసి ఒకరు నేర్చుకుంటూ, తరతరాలుగా ఈ గొప్ప సంస్కృతిని కాపాడుకుంటూ వస్తున్నాం. మన పూర్వీకులు అందించిన ఈ విశిష్ట సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధిపై ఆయన మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఇంద్రవెల్లి చుట్టుపక్కల గ్రామాలకు బీటీ (డీ) రింగ్ రోడ్డు వేయించడంతో పాటు మౌలిక వసతులు కల్పించామని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో సీసీ (జజ) రోడ్లు మంజూరు చేసి, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో రాష్ట్ర బీజేపీ నాయకులు తాటిపల్లి గంగాధర్ రావు, సీనియర్ బీజేపీ నాయకులు జి.వి. రమణ, మాజీ జెడ్పీటీసీ పుష్పరాణి, ఆజాదవ్ సుమన్ బాయి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాజలింగు, తోడసం నాగోరావ్, సర్పంచ్ మెస్రం తుకారాం, మాజీ సర్పంచ్ జాదవ్ రమేష్, దిశ డైరెక్టర్ పెందూర్ తుల్సిరాం, కోవా రాజేశ్వర్, సీనియర్ నాయకులు మోర్ దిలీప్, ఎంపీటీసీ కనక హన్మంతు, అడ్వకేట్ ఎట్టం రాములు, మాజీ సర్పంచ్ గేడం యశ్వంత్ తదితర ముఖ్య నాయకులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలను ప్రజలకు చేరువ చేయాలి

మానవతా సేవల్లో సభ్యులు చురుకైన పాత్ర పోషించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్ బ్యూరో, నవంబర్ 06: (జనంసాక్షి) రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సభ్యులు మానవతా దృక్పథంతో సేవలందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నూతనంగా ఎంపికైన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృతంగా నిర్వహించాలని, యువతను రక్తదానానికి ప్రోత్సహించాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాల సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు సభ్యులు సిద్ధంగా ఉండాలని సూచించారు. పేదలు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు అండగా నిలవాలని, ప్రజల్లో ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో రెడ్‌క్రాస్‌కు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం రెడ్‌క్రాస్ జిల్లా శాఖకు శాశ్వత భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని సభ్యులు కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి ఎం. సత్యనారాయణ, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు గొజ్జ జనార్ధన్, వైస్ చైర్మన్ ఎం.సి. లింగన్న, ట్రెజరర్ అల్లాడి రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు సమన్పల్లి రాఘవులు, నాయుడి రమేశ్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన కిషన్ రెడ్డికి సన్మానం

పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న సామాజిక సేవకుడు



ఖానాపూర్ రూరల్ 6 నవంబర్ (జనం సాక్షి):పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న దిలావర్పూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు జి. కిషన్ రెడ్డికి ఘన సన్మానం లభించింది. ఇటీవల మూడు నెలల అమెరికా పర్యటన ముగించుకొని ఖానాపూర్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా శుక్రవారం దిలావర్పూర్ గ్రామ సర్పంచ్ చింతల మల్లేష్, ఉపసర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్, గ్రామ నాయకులు గుగ్గిళ్ల సంతోష్ గౌడ్, సల్ల మల్లేష్ యాదవ్ తదితరులు ఆయనను శాలువాతో సత్కరించారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ కర్ర వినాయకుడిని ఏర్పాటు చేయడం ద్వారా కిషన్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సొంతింటి కల నెరవేర్చకపోతే పోరాటాలు చేపడుతాం



రామకృష్ణాపూర్, నవంబర్ 06(జనంసాక్షి): సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడంలో యాజమాన్యం జాప్యం చేస్తే వినూత్న పోరాటాలు చేపడతామని సీఐటీయూ డివ్యూటీ జనరల్ సెక్రటరీ రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి హెచ్చరించారు. శుక్రవారం రామకృష్ణాపూర్ సీహెచ్‌పీలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులకు రావాల్సిన యాక్టింగ్ ప్రమోషన్లు, సీఎంపీఎఫ్ నిల్వలు, బకాయిలపై యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణికి ఆర్థిక నష్టం కలిగించే రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని కోరారు. పెన్షన్, బోనస్‌పై ఇతర సంఘాలు చేస్తున్న ఆరోపణలను కార్మికులు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లింగాల సత్యనారాయణ, గుజ్జ సతీష్, అయిందాల శ్రీనివాస్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ



నేరడిగొండ నవంబర్6(జనంసాక్షి):విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, చదవులో వెనుకబడిన వారిని విద్యా ప్రమాణాల్లో ముందుకు తీసుకోరావడమే సంకల్ప్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మండల ఎం ఈ ఓ భూమరెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన సంకల్ప డిఆర్ పి జాధవ్ తానాజీలు పేర్కొన్నారు. శుక్రవారం రోజున మండలంలోని ఎంపియూపీఎస్ బుగ్గారాం-బి పాఠశాలలో మండల విద్యాధికారి ఎ భూమారెడ్డి,డిఆర్పి జె తానాజీలు గ్రామ సర్పంచ్ రాథోడ్ కృష్ణ నాయక్‌తో కలసి సంకల్ప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంకల్ప కార్యక్రమం నిర్దేశించిన 10 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఉపాధ్యాయులందరూ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన, నిరంతర అభ్యాసం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు.. తెలుగు,ఆంగ్లం,గణితం సబ్జెక్టులలో 90--95 శాతం మంది విద్యార్థులు నిర్దేశిత అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి,నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా పతికె రాజేందర్

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



నిర్మల్ టౌన్, నవంబర్ 06(జనంసాక్షి): ఇటీవల గజ్వేల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్ ఎన్నికల్లో నిర్మల్ పట్టణానికి చెందిన పతికె రాజేందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం బెస్తవార్‌పేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి చెందిన పతికె రాజేందర్ గతంలో సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తూ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. వివిధ ధార్మిక సంస్థల్లోనూ సేవలందిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు. ఆయన సేవలు, కృషికి గుర్తింపుగా రాష్ట్రస్థాయి కీలక పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట రమేష్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల అశోక్, కోశాధికారి తోట రవి, కార్యదర్శి తోట రమేష్, బోడ శ్రీనివాస్, జెట్టి నరేందర్, పెంట రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ క్రికెట్ పోటీలకు ఎంఎంసిసి క్రికెట్ అకాడమీ క్రీడాకారుల ఎంపిక



బెల్లంపల్లి, నవంబర్ 6, (జనంసాక్షి) మంచిర్యాల జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 క్రికెట్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి బెల్లంపల్లి ఎంఎంసీసీ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు ఎంపికైనట్లు అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ గౌతం తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో తమ విద్యార్థులు రెడ్డి రిత్విక్, సానా మోక్షిజ్ఞి, జిల్లపల్లి విజయ్, ఎం డి మెహరాన్ ఆదిలాబాద్ లో జరిగే జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. జోనల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పలువురు అభినందించారు.

ఆవులు,గేదెల దూడలకు క్రమం తప్పకుండా నట్టల మందులు వేయించాలి



నెరడిగొండ నవంబర్6(జనంసాక్షి):పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆవులు,గేదెల దూడలకు నట్టల నివారణ,వార్మింగ్, ఇతర పరాన్నజీవుల నివారణ మందులు వేయించడం ఎంతో అవసరమని,దూడాల ఆరోగ్యంమండల పశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ సూచించారు.శుక్రవారం రోజున మండలంలోని వదూర్ గ్రామ సర్పంచ్ అడెపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆవులు గేదెల లేగ దూడలకు ఉచిత పేగు పురుగుల నివారణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాడి రైతు తమ పశువులతో పాటు దూడల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.పశువైద్యాధికారి డాక్టర్ జీవన్ మాట్లాడుతూ పశువుల కడుపులో నట్టలు ఉండటం వల్ల వాటి ఎదుగుదల మందగించడంతో పాటు బరువు తగ్గడం, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.ముఖ్యంగా ఆవు దూడలు,గేదె దూడలకు వయస్సు, బరువును బట్టి పశువైద్యుల సూచన మేరకు నట్టల నివారణ మందులు వేయించాలని తెలిపారు.ప్రతి రైతు ఈ విషయాన్ని గుర్తించి పశువుల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

అజిత్ సీడ్స్ కంపెనీ వారి పరమవీర్ బిజీ 2 వల్లనే అధిక దిగుబడి



కుంటాల, నవంబర్ 6 (జనం సాక్షి) నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని అందకూరు గ్రామంలో అజిత్ సీడ్స్ వారి పరమవీర్ బిజి 2 ఆధ్వర్యంలో జోనల్ మేనేజర్ ఇంద్రసేనారెడ్డి శుక్రవారం రైతులకు పృథ్వీ దార్ రావు పంట చేన్లో అవగాహన సదస్సు నిర్వహించారు. అజిత్ సీడ్స్ పరమవీర్ బిజి2 యొక్క దిగుబడి గురించి క్లుప్తంగా వివరించారు. పత్తి ఏపుగా పెరిగి అన్ని రకాల వాతావరణం పరిస్థితులను చీడపురుగులను సమర్థవంతంగా తట్టుకొని ఒక్కో మొక్కకు సుమారు 120-180 పత్తి కాయలు ఉన్నాయని రైతులు ఇలాంటి అధిక దిగుబడి ఇచ్చే సీడ్స్ కంపెనీ ఎంచుకోవాలని సూచించారు. అదేవిధంగా దాదాపు ఎకరానికి 18-20 గుంటల దిగుబడి రైతులకు వస్తుందని వివరించారు . ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఇంద్రసేనారెడ్డి మరియు కంపెనీ ప్రతినిధులు ,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కాసిపేటలో భూముల రీ-సర్వే పనులు ప్రారంభం: ఎమ్మార్వో జోష్నా



తాండూర్, నవంబర్ 06(జనం సాక్షి) భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలంలోని కాసిపేట గ్రామంలో గ్రామ సరిహద్దుల నిర్ధారణ (భూ సరిహద్దుల గుర్తింపు) పనులను మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) జోష్నా ప్రారంభించారు. గ్రామ శివారుల్లో సరిహద్దు గుర్తింపు పనులను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జోష్నా మాట్లాడుతూ.. భూ యజమానుల మధ్య సరిహద్దు వివాదాలకు తావులేకుండా పక్కాగా హద్దులను నిర్ధారించేందుకు ఈ రీ-సర్వే ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా సాగుతున్న ఈ సర్వే ప్రక్రియకు రైతులు, గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ కార్పొరేటర్‌గా ఏల్పుల రవీందర్



శ్రీరాంపూర్(జనంసాక్షి):మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లో అత్యుత్తమ సేవలకు ఆ డివిజన్ కార్పొరేటర్ వేల్పుల రవీందర్ ను బహుజన సాహితి ఆకాడమీ నేషనల్ కమిటి వారు ఉత్తమ కార్పొరేటర్ గా ఎంపిక చేసి ఎంపిక పత్రాలను శుక్రవారం హైదరాబాద్ లోని కార్యాలయంలో అందించారు.అవార్డును ఈ నెల 15న న్యూఢిల్లీలోని కార్నర్ బాగ్లలో అందించనున్నరు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సహకరంతో ముందుకు పోతున్నామని,ప్రజలు నాపైన ఉంచిన నమ్మకన్ని నిలబెట్టుకుంటున్నానని తెలిపారు.అందరి సహకరంతో డివిజన్ లో ప్రజలకు అందుబాటులో ఉండి అత్యుత్తమ సేవలు అందిస్తానాని తెలిపారు.

సాంగ్వీలో విబి-జి రాంజీ పనుల పరిశీలన

నాణ్యత విషయంలో రాజీ లేదన్న సర్పంచ్ విమలబాయి



కెరమెరి, నవంబర్ 6 (జనంసాక్షి) గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతి పనీ నాణ్యతతో, పక్కాగా జరగాలని సాంగ్వి సర్పంచ్ కర్పెత విమలబాయి స్పష్టం చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో విబి-జి రాంజీ పథకం కింద మంజూరైన చేతి పంపు, రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులకు సంబంధించిన ఇంకుడు గుంతలను ఆమె స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని, నిర్మాణ నాణ్యతను ఒక్కొక్కటిగా పరిశీలించిన సర్పంచ్, పనులు చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని, విద్యార్థులకు నిజమైన ప్రయోజనం చేకూరేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో ఏ పని జరిగినా తానే స్వయంగా వెళ్లి పరిశీలించడం విమలబాయి ప్రత్యేకత. అందుకే సాంగ్విలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలోనూ నాణ్యత కనిపిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు.

తహసిల్దార్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీల నిర్వహణ



కడెం: నవంబర్ 6(జనం సాక్షి) కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున తహసిల్దార్ కాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా ఇలాగే చురుగ్గా పాల్గొంటూ చదువుతోపాటు ఆటపాటలలో ప్రతి విషయంలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పలువురు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

25వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె



నిర్మల్ బ్యూరో, నవంబర్ 06, (జనంసాక్షి) : ఎన్‌హెచ్‌ఎం ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి 25వ రోజుకు చేరుకుంది. ధన్వంతరి జయంతి సందర్భంగా సమ్మె శిబిరంలో ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సేవలందించిన తమకు ప్రభుత్వం న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖలోని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వార్షిక వేతన పెంపు, విధేయత ప్రోత్సాహక బకాయిలు చెల్లించాలని, ఒప్పంద ఉద్యోగ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

సీపీఐ పార్టీ పునర్నిర్మాణానికి కార్యకర్తలు కృషి చేయాలి

మండల కమిటీలను బలోపేతం చేసి జిల్లా నూతన కమిటీ నిర్మాణానికి సిద్ధం కావాలి: సీపీఐ జిల్లా కన్వీనర్ ఎస్. విలాస్



బజార్‌హత్నూర్ నవంబర్ 6 (జనం సాక్షి):- ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని బోథ్, ఇచ్చోడ, బజార్ హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, సిరికొండ, మండలాల సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇచ్చోడ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్లో కామ్రేడ్ కళ్కేపెల్లి గంగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ ఎస్. విలాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్. విలాస్ మాట్లాడుతూ, గత నెల 12వ తేదీన నిర్వహించిన సీపీఐ ఆదిలాబాద్ జిల్లా విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశంలో పూర్తిస్థాయి చర్చల అనంతరం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కళావేణ శంకర్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా కమిటీని రద్దు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పార్టీని తిరిగి పునర్నిర్మించేందుకు పార్టీ సభ్యులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో పార్టీ శాఖలను బలోపేతం చేయడంతో పాటు మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, శాఖల మహాసభలను నిర్వహించి పార్టీ సభ్యత్వాన్ని పెంచాలని సూచించారు. డిసెంబర్ 26 నాటికి సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేసి రాష్ట్ర సమితికి వివరాలు అందించాలని తెలిపారు. పార్టీ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ, కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్న ఆయన, జిల్లాలో జనసేవాదళ్‌ను నిర్మించడంతో పాటు కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజానాట్యమండలి, ఇతర ప్రజా సంఘాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండలాల వారీగా బాధ్యులకు బాధ్యతలు అప్పగించామని, వారు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించి పార్టీ శాఖలను బలోపేతం చేయాలని సూచించారు. అలాగే, 2027 సంవత్సరానికి సంబంధించిన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 26లోగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ అంశాలపై మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సార్), ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై సీపీఐ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా వెనుకబాటుతనాన్ని తొలగించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ భారత గోవర్ధన్, ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిర్ర దేవేందర్, సిపిఐ మండలాల నాయకులు షేక్ ఉస్మాన్, సునీత, లక్ష్మి, అశోక్, కట్ట శంకర్, ఎం. అమృత్, గంగన్న, సంతోష్, వెంకటేష్, రవి అఫ్రోజ్, పెద్దమ్మ, పుండాలిక్, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వినియోగదారులకు

అసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహణ

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మంచి మార్గంలో నడుస్తూ భవిష్యత్తును కాపాడుకోవాలి -- జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్



ఆసిఫాబాద్, నవంబర్ 6 (జనం సాక్షి) నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా,ఈగల్ ఫోర్స్ తెలంగాణ సహకారంతో ఈరోజు జిల్లా ఎస్పీ నితికా పంత్,ఐపీఎస్ ఆధ్వర్యంలో గంజాయి వినియోగానికి అలవాటుపడిన వ్యక్తులు,గంజాయి విక్రయాలకు సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో నేరుగా మాట్లాడి గంజాయి వినియోగానికి గల కారణాలు, వారి కుటుంబ నేపథ్యం, ప్రస్తుత జీవన పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు, కుటుంబ పోషణ బాధ్యతలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ సైతం వారితో మాట్లాడి గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఒక వ్యక్తి గంజాయి వ్యసనానికి బానిస కావడం వల్ల అతని ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితి, కుటుంబ పోషణ, పిల్లల భవిష్యత్తు, కుటుంబ సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. వ్యసనం కారణంగా కుటుంబాలు ఎదుర్కొనే పరిస్థితులను గుర్తించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలోని కాగజ్‌నగర్, ఈస్గాం మండలాలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, మహారాష్ట్రలోని చంద్రాపూర్, రాజురా తదితర ప్రాంతాల నుంచి గంజాయి అక్రమ రవాణా, సరఫరా జరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా, తనిఖీలు, సమన్వయ చర్యలు చేపడుతున్నామని, గంజాయి సరఫరా వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గంజాయి వినియోగానికి అలవాటుపడిన వారిని కేవలం నేరస్థులుగా చూడకుండా, వారిలో మార్పు తీసుకువచ్చి వ్యసనం నుంచి బయటపడేలా చేయడం కూడా పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. గంజాయి వ్యసనం నుంచి విముక్తి పొందాలనుకునే వారికి అవసరమైన సహకారం అందిస్తామని, వారి పరిస్థితిని బట్టి అవసరమైతే కొన్ని రోజుల పాటు రిహాబిలిటేషన్ కేంద్రాల్లో ఉంచి, వైద్య నిపుణుల పర్యవేక్షణలో వ్యసన విముక్తి పొందేలా పోలీస్ శాఖ తరఫున ముందుండి సహకరిస్తామని ఎస్పీ భరోసా కల్పించారు. వ్యసనానికి అలవాటుపడిన వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయిని విడిచిపెట్టాలని, వారి కుటుంబ సభ్యులు కూడా వారికి అండగా నిలిచి సాధారణ జీవనంలోకి తిరిగి వచ్చేలా సహకరించాలని కోరారు. డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మాదకద్రవ్యాల వినియోగం,విక్రయాలు లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మాదకద్రవ్యాల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కోసం 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా వాట్సాప్ నంబర్ 8712671111 కు సమాచారం అందించాలని తెలిపారు. యువత భవిష్యత్తును కాపాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, ఆసిఫాబాద్ టౌన్ సిఐ రవి,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి :డిటిఓ గోపీనాథ్



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 6, జనంసాక్షి వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా రవాణాశాఖ అధికారి గోపీనాథ్ సూచించారు. టాటా ఏసీ నూతన యూనియన్ అధ్యక్షులు దొణిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు ప్రకారం ఆర్టీవోను మర్యాదపూర్వకంగా కలిశారు. డ్రైవర్లు లైసెన్సు కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించి అన్ని ధ్రువీకరణ పత్రాలు పెంట ఉంచుకోవాలని ఆర్టీవో సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ముఖ్యంగా స్కూల్ పిల్లల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఆర్టీవోను మర్యాదపూర్వకంగా షాతో సత్కరించారు.

నిత్యవసర సరుకులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్, పౌరసరఫరాల శాఖ డీటీ కామేశ్వరరావులు



తొర్రూరు, నవంబర్ 6 (జనం సాక్షి):నిత్యావసర సరుకులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్, పౌరసరఫరాల శాఖ డీటీ కామేశ్వరరావులు తెలిపారు. పౌరసరఫరాల శాఖ, వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కిరాణా దుకాణాలు, నిత్యవసర సరుకులు విక్రయించే ఆల్ ఇన్ వన్ దుకాణాలను తనిఖీ చేశారు. పలు దుకాణాల్లో సన్న బియ్యం అధిక ధరలకు అమ్ముతున్నట్లుగా గుర్తించారు. బస్తాపై 26 కిలోలు ముద్రించి ఉండగా తూకం వేయగా 24 కిలోలే కనిపించింది. స్వదేశీ మార్కెట్లో 25 కిలోల రైస్ బ్యాగ్ ను స్థానికులకు రూ.3 వేలకు విక్రయించారు. స్థానికుల నుంచి ఫిర్యాదును నమోదు చేసుకున్నారు. దాంతోపాటు పలు దుకాణాల్లో పప్పులు, వంట సామాగ్రి, నూనె అధిక ధరలకు అమ్ముతున్నట్లు గా గుర్తించారు.

ఈ సందర్భంగా వింజమూరి సుధాకర్, కామేశ్వరరావులు మాట్లాడుతూ ....

ఎల్ నినో సాకుతో పాత సరుకులను కొత్త ధరలకు విక్రయించడం, ఎమ్మార్పీకి మించి విక్రయాలు జరపడం నేరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి సరకులను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక చేశారు. మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు నిత్యావసర సరకులను నిర్ణయించిన ధరలకే విక్రయించాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై చర్యలు తీసుకునేందుకు పౌర సరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, లేబర్, ఫైర్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ మండలి జిల్లా అధ్యక్షుడు మైస శ్రీనివాస్, డిసిఐసి సభ్యుడు జాన్, తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయండి

సిపిఐ జిల్లా సమితి నాయకులు



నస్పూర్(జనంసాక్షి): ఎల్నినో ప్రభావంతో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య కోరారు.శుక్రవారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో రైతులు,కౌలు రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని,రాష్ట్రంలో మరిన్ని మండలాలు కరువు బారిన పడి ఉన్నాయని,క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటిని కరువు మండలాలుగా గుర్తించాలని పేర్కొన్నారు.రైతు కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని,కరువు పరిస్థితులలో 14రకాల నిత్యావసర సరుకులను చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లతో ఈనెల 10వ తేదీన చేపట్టే ధర్నా కార్యక్రమంలో కార్యకర్తలు,రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్రశేఖర్,మండల కార్యవర్గ సభ్యులు వెంకటేశం,నాయకులు జోగుల ఆంజనేయులు, లచ్చి రెడ్డి,బాకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్.డిజిటల్ గవర్నెన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి





కలెక్టరేట్ ఎ ఓ శ్రీనివాసరావు దేశ్‌పాండే

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 6, జనం సాక్షి ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో హెచ్ ఓ ఓ లు, డి డి ఓ లు, మండల స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యతనిస్తూ ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ ద్వారా అన్ని బిల్లుల సమర్పణ డిజిటల్ విధానంలో కొనసాగుతుందని, 2027 జనవరి 1వ తేదీ నుంచి మాన్యువల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటల్ విధానంలోనే నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లలో చేయవలసిన అన్ని వివరాల నమోదు, అప్‌డేషన్లను పూర్తి చేయాలని సూచించారు. జనవరి 1వ తేదీ నుంచి ఎంప్లాయీ సర్వీస్ రిజిస్టర్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని తెలిపారు. శిక్షణలో భాగంగా ఈ.ఎస్.ఆర్.లో ఉద్యోగుల వివరాల నమోదు, నియామకాలు, పోస్టింగులు, సెలవుల దరఖాస్తు, సెలవుల రద్దు తదితర అంశాలను తెలుసుకోవాలని, వివరాల నమోదు, ఆమోదం సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎ.ఎస్.డి.డి. జాబితా ఓటర్ల నమోదుకు మరో అవకాశం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్,నవంబర్ 6, (జనం సాక్షి) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అబ్సెంట్, వలస, మరణించిన, డూప్లికేట్ జాబితాలో గుర్తించబడిన ఓటర్లకు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా ఆదేశాల మేరకు ఎ.ఎస్.డి.డి. జాబితాలో గుర్తించబడిన అర్హులైన ఓటర్లు, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను సమర్పించడం ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 7వ తేదీ నుండి జిల్లాలోని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఎ.ఎస్.డి.డి. జాబితాలో ఉన్న ఓటర్లను అప్రమత్తం చేసి, వారికి ఈ అదనపు అవకాశంపై అవగాహన కల్పించడంతో పాటు, ఎన్యూమరేషన్ ఫారమ్‌లను స్వీకరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎ.ఎస్.డి.డి. జాబితాలో పేర్లు ఉన్న అర్హులైన ఓటర్లు నిర్ణీత విధానంలో పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సమర్పించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించే ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల ప్రకారం అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

గాంధీ .. గాందేయ నిరసన

ఆరు గ్యారంటీలు అమలయ్యే వరకు పాదరక్షలు లేకుండా, అర్ధనగ్న నిరసన

ప్రతినబూనిన తెలంగాణ ఉద్యమకారుడు గాంధీ నాయక్



పాలకుర్తి, నవంబరు 06(జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు సంపూర్తిగా అమలు చేసే వరకు పాదరక్షలు వేసుకోకుండా, ఒంటిపై దుస్తులు ధరించకుండా నిరసన తెలిపేందుకు తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జీసీసీ చైర్మన్ ధారావత్ గాంధీ నాయక్ ప్రతినబూనాడు. దానిలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాంధేయ మార్గంలో మహాత్మా గాంధీ తరహాలో శాంతియుత పద్ధతిలో తలపై టోపి, గోచి మాత్రమే ఉంచుకొని పాదరక్షలు లేకుండా నిరసనకు పూనుకున్నాడు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలనే డిమాండ్లు నెరవేరేవరకు తన దీక్ష విరమించబోనని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఈయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం 2009 నుంచి 2014 వరకు అరగుండు, అరమీసంతో నిరసన తెలిపాడు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక తన నిరసనను విరమించాడు. అదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరుతూ శాంతియుత నిరసనకు పూనుకోవడం గమనార్హం. అంతకుముందు శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద పాలకుర్తి బీఆర్ఎస్ నాయకులు ఆయన గులాబీ కండువా మెడలో కప్పి తమ సం ఘీభావాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పసునూరి నవీన్, బొబ్బాల అశోక్ రెడ్డి, గుడికుంటతండా సర్పంచు బానోతు మహేందర్, బీఆర్ఎస్ నాయకుడు కమ్మగాని నాగన్న, లకావత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ చారిని

పరామర్శించిన దావేర అనిల్ కుమార్



దేవరుప్పుల, నవంబర్ 6 (జనం సాక్షి): దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీమంతోజు శ్రీనివాస్ చారిని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల శ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంగరి గిరి, వార్డు సభ్యులు కొడగాని రతన్, చిలుకాని అనిల్, ఏనుగుతల కొమురయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలసత్వంతో పనిచేసే సిబ్బందిపై శాఖా పరమైన కఠిన చర్యలు

- అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100% పూర్తి చేయాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు



ములుగు ప్రతినిధి, నవంబర్ 06(జనంసాక్షి) : ఆరోగ్యము, కుటుంబ సంక్షేమ కమిషనర్ హైదరాబాద్ అధికారి ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు ,జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం మరియు సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలు పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఐడిఓసి ప్రాంగణంలో నిర్వహించారు. సమీక్ష సమావేశ కార్యక్రమం ఉద్దేశించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, అలసత్వముతో పనిచేసే ఉద్యోగిపై శాఖపరమైన కఠిన చర్యలు ఉంటాయని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100% చేయాలని వైద్య సిబ్బందినీ ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ఆరోగ్య కేంద్రాలలో ప్రతి వారము జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద సమీక్ష సమావేశాలను నిర్వహించాలని మరియు నెలవారీగా కూడా సమీక్షలు నిర్వహించి లక్ష్యాలను చేయని ఉద్యోగులకు శ్రీముఖాలు జారీ చేయాలని వైద్యాధికారులకు సూచించారు. తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు,ఏ ఎన్ సీ చెకప్ లు, ఐరన్ ఫోలిక్ టాబ్లెట్ల వినియోగము, ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు మొదలగు వాటిపై ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలతో ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు నిరంతర సూపర్వైజింగ్ మరియు పటిష్టమైన ప్రణాళికలతో కార్యనిర్వహణ జరుపాలని, అసంక్రమక వ్యాధుల నియంత్రణ, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు, హెచ్ పి వి వ్యాక్సినేషన్ 100%, టీబీ నియంత్రణ, కీటక జనిత వ్యాధుల నియంత్రణ వాటిపై క్షేత్రస్థాయిలో పనితీరును ఎప్పటికప్పుడు వైద్యాధికారులు, పర్యవేక్షకులు పర్యవేక్షించాలని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలను 100% సాధించవచ్చునని సిబ్బందికి వివరించారు. అనంతరం మాతృ మరణాలు మరియు నవజాతి శిశువు మరణాలను నియంత్రించటంలో, మొదటగా అధిక ప్రమాద గర్భాధారణను కనిపెట్టడం, నియమాలు మరియు నిర్వహణ క్షేత్రస్థాయిలో ఏ విధంగా చేయాలో సమీకృత అధిక ప్రమాద గర్భాధారణ నిర్వహణ నియమాలుపై రాష్ట్ర ఆర్మాన్ ఆర్గనైజేషన్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్. రోహిణి వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చినారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ, మాతృ మరణాలు మరియు నవజాతి శిశువుల మరణాలను తగ్గించాలంటే, ముందస్తుగా అధిక ప్రమాద గర్భధారణ గర్భస్తులను గుర్తించి సరియైన చికిత్స, పోషకాహారము, ముందస్తు జాగ్రత్తలపై ఆరోగ్య కార్యకర్తలు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రంజిత్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ నాగ అనే, మాస్ మీడియా అధికారి సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, డి పి హెచ్ ఎన్ శకుంతల, ఎస్ఓ స్వరూప రాణి, ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, డీడియంలు ప్రవీణ్, నిఖిల్ యాదవ్, జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఎం పి హెచ్ ఈ ఓస్ సూపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నీ సంచుల్లో గోల్‌మాల్!

ధాన్యం సేకరించేందుకు ఇచ్చిన గన్నీ సంచులను ముందుగానే లెక్క సరిచూసుకోవాలి. వాటిలో ఏమైనా తేడాలు వచ్చినా, చిరిగినా లేదా మరీ పాత సంచులు వచ్చినా వెంటనే సమాచారం అందిస్తే వాటి స్థానంలో కొత్తవి ఇస్తాం. సంచుల లెక్కలు చూపకపోతే వారికి ఇచ్చే కమీషన్‌లో కోత విధించి మిగతా డబ్బులు చెల్లిస్తాం. కేంద్ర నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటే ఈ సమస్య చాలా వరకు తగ్గుతుందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.

మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు

అతడిని కోర్టులో హాజరుపరచగా, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో అతడిని పరకాల సబ్ జైలుకు తరలించారు. మిగతా వారికి ఫైన్ విధించారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఆరుగురు మైనర్లను జువైనల్ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఎం.డి. ఫారియా ఒకరోజు జువైనల్ హోంకు పంపాలని ఆదేశించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి డ్రైవింగ్ లైసెన్సుల రద్దుకు చర్యలు చేపడతామని పోలీస్ కమిషనర్ తెలిపారు.విద్యార్థుల ప్రాణాల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. డ్రైవర్ల నిర్లక్ష్యం, పాఠశాల యాజమాన్యాల బాధ్యతారాహిత్యంపై కఠిన చర్యలు తప్పవని, అలాగే మైనర్లకు వాహనాలు నడుపుటకు ఇచ్చిన ఎడల వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు.

స్టేషన్‌ఘన్‌పూర్ లో 18వ విడత సామాజిక తనిఖీ

స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 06 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో విజయ శ్రీ అధ్యక్షతన 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిసీడింగ్ ఆఫీసర్ అడిషనల్ డి ఆర్ డి ఓ నాగ శేషాద్రి సూరి, సోషల్ ఆడిట్ రాష్ట్ర ఎస్ఏపీఏటి డైరెక్టర్ నిర్మల, స్టేట్ టీం మేనేజర్ తిరుపతయ్య ,ఎస్ ఆర్ పి సోషల్ ఆడిట్ రిసోర్స్ పర్సన్ మౌనిక, ఏఈ పిఆర్ రంజిత్ ,డిస్టిక్ విజిలె న్స్ సెల్ సంధ్య , జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ రాజ వర్ధన్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్, సర్పంచులు, 15 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వర్కింగ్ మెట్లు, సోషల్ ఆడి డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ విలేజ్ సోషల్ ఆడిటర్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు

రేగొండ,నవంబర్ 06(జనం సాక్షి): ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలైన ఘటన పరకాల,భూపాలపల్లి ప్రధాన హైవే 353 సి,రేగొండ దమ్మన్నపేట క్రాస్ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది.పరకాల నుండి రేగొండకు తన ద్విచక్రవాహనం పై వస్తున్న దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన పెరబోయిన భాస్కర్ ప్రమాద వశాత్తూ అదుపుతప్పి కిందపడటంతో ముఖం పై తేలికపాటి గాయాలయ్యాయి. అటుగావెల్తున్న వాహనదారులు 108 కు సమాచారం అందించగా ప్రమాద స్థలానికి చేరుకున్న సిబ్బంది పరకాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అంబులెన్స్ టెక్నీషియన్ శంకర్ రావు,పైలట్ రవి లు తెలిపారు.ప్రస్తుతం భాస్కర్ పరిస్థితి నిలకడగా అన్నట్లు తెలిసింది.

ఇంచెర్లలో విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన



ములుగు ప్రతినిధి, నవంబర్ 06(జనంసాక్షి) : ములుగు మండలంలోని ఇంచెర్ల గ్రామంలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో 1ఐ5 ఎంవిఏ సామర్థ్యం కలిగిన నూతన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన అనంతరం ఇంచెర్ల మరియు పరిసర గ్రామాల విద్యుత్ వినియోగదారులకు మెరుగైన వోల్టేజీతో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా రైతులు, గృహ మరియు వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. అలాగే ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఉపకేంద్రాలపై లోడ్ తగ్గి, విద్యుత్ అంతరాయాలు మరియు తక్కువ వోల్టేజీ సమస్యలు తగ్గనున్నాయి. ఈ కార్యక్రమంలో బి బిక్షపతి ఎస్ఈ ములుగు, కన్న రాజు డిఈ ములుగు, వి నరసింహారావు డిఈ ఎంఆర్టీ డసి భూపాలపల్లి, బి వెంకట్రామ్, ఈఈ సివిల్, వేణుగోపాల్ ఏడిఈ ములుగు, రవి ఏఈ ములుగు తదితర విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

దీపావళికి క్రాకర్స్ షాపులకు అనుమతి తీసుకోవాలి



పస్రా ఎస్సై తాజుద్దీన్

గోవిందరావుపేట నవంబర్06(జనం సాక్షి) : గోవిందరావుపేట మండల కేంద్రంలోని గ్రామలలో దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ క్రాకర్స్ వ్యాపారులకు పోలీసులు కఠిన హెచ్చరికలు జారీ చేసారు.గ్రామంలో క్రాకర్స్ షాపు పెట్టాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగా పోలీస్ స్టేషన్ లో అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.పసర ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ అనుమతి లేకుండా షాపు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామం లోపల ఎక్కడా క్రాకర్స్ షాపులు పెట్టడానికి వీలులేదని, గ్రామం బయట గ్రౌండ్ లోనే పెట్టుకోవాలని ఆదేశించారు.గ్రామం లోపల షాపులు పెడితే మంటలు,ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల ప్రాణాలకు ముప్పు అని వివరించారు.క్రాకర్స్ నిల్వ, అమ్మకాల్లో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు.చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని,వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రౌండ్ లో షాపులు ఏర్పాటు చేస్తే ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు, వృద్ధులకు భద్రత ఉంటుందని తెలిపారు.అనుమతి తీసుకోకుండా షాపులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేసి,షాపులు మూసివేస్తామని ఘాటుగా హెచ్చరించారు.వ్యాపారులు ముందుగా వచ్చి స్టేషన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఇబ్బందులు తప్పవన్నారు.దీపావళి పండుగను ప్రశాంతంగా,సురక్షితంగా జరుపుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

ఎండిన పంటలకు ఎకరాకు రూ.30 వేలు పరిహారం ఇవ్వాలి: సీపీఐ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ఎల్‌నినో ప్రభావంతో ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర పిలుపు మేరకు గురువారం గుర్రంపేట గ్రామంలో 200 ఎకరాల్లో ఎండిన వరి పంటను పరిశీలించారు. గుర్రంపేటలోనే 200 ఎకరాల్లో వరి ఎండిపోయిందని, చెరువుల్లో నీరున్నా సాగునీరు అందడం లేదని, తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నా రైతులకు నీరు అందడం లేదని విమర్శించారు. వరి రైతులకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, కూరగాయల రైతులకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని, పంట నష్టంపై ప్రత్యేక సర్వే చేసి భూపాలపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలని కోరారు. ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని తెలిపారు.

చల్వాయిలో కాజా బటన్ మిషను ప్రారంభించిన మంత్రి సీతక్క



గోవిందరావుపేట, నవంబర్ 06 (జనంసాక్షి) : ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కనకదుర్గ మండల సమాఖ్య ఏపీఎం సీతారాం ఆధ్వర్యంలో శుక్రవారం కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ పథకంలో భాగంగా కాజా బటన్ మిషన్ ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఆలోచన రానున్న కాలంలో పూర్తి అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మహిళలు ఇలాంటి యూనిట్లను ప్రారంభించి ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చల్వాయి లో జీవనోపాదుల క్రింద మహిళా సభ్యురాలికి కుట్టు మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు.